ESTD : 1999
# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

స్టేట్ విజన్
STATE VISION

బుధవారం | 18-02-2026 | పేజీలు : 16

## కొడుకును హతమార్చిన తండ్రి



మద్యానికి బానిసై ఇబ్బంది పెట్టినందుకే హత్య చేశానని ఒప్పుకున్న తండ్రి

2 పేజీలో...

### ఎస్ బి వి ఆర్ డిగ్రీ కళాశాలనందు
## జాబ్ మేల




ప్రిన్సిపల్ డా,, కె వెంకటసుబ్బారెడ్డి

11 పేజీలో...

### క్షణాల్లో బాధితుల వద్దకు వాహన
## వైద్య సేవలు
### ఆసుపత్రికి తరలింపు..

**శంకరపట్నం 108 వాహన సిబ్బంది సేవలు బేస్..**

**వాహన సేవలను వినియోగించుకోవాలి...**

**వాహన సేవలను తనిఖీ చేసిన జిల్లా మేనేజర్ ఇమ్రాన్...**



విజన్ ఆంధ్ర శంకరపట్నం: రోడ్డు ప్రమాదాలు ఇతర కారణాలతో గాయపడిన అనారోగ్యానికి గురైన వద్దకు 108కి సమాచారం అందించిన క్షణాల్లో శంకరపట్నం మండల వైద్య సిబ్బంది చేరుకొని ప్రథమ చికిత్సలు అందించి మెరుగైన వైద్యం కోసం

11 పేజీలో...

## శభాష్ యాదన్న.. సీఎం రేవంత్ రెడ్డి ప్రశంసలు



11 పేజీలో...

### ఇండ్లు ప్రారంభించి బిస్మిట్ కట్టి వదిలేసిన లబ్ధిదారులకు
# ప్రభుత్వం శుభవార్త

**ఇండ్లు ప్రారంభించి బిస్మిట్ కట్టి వదిలేసిన లబ్ధిదారులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది.....**



బాన్సువాడ ఫిబ్రవరి 17 (విజన్ ఆంధ్ర). భారత రాష్ట్ర సమితి ప్రభుత్వ హయాంలో ఇల్లు నిర్మాణ పనులు ప్రారంభించి బేస్మెంట్ వివిధ దశల్లో వదిలేసిన వారికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని సమాచారం. ఉమ్మడి రాష్ట్రంలో, గత బీఆర్ఎస్ ప్రభుత్వం లో ఇండ్లు మొదలు పెట్టి బేస్మెంట్ కట్టి వదిలేసిన లబ్ధిదారులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. వారికి కూడా ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు నేడోరేపో అధికారిక ఉత్తర్వులు వచ్చే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు.

ఉమ్మడి రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం లో భాగంగా ఇండ్లు మంజూరై బేస్మెంట్ కట్టగా నే ప్రభుత్వం మారింది. ఆ తరువాత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇండ్ల నిర్మాణాని కి సాయం అందించ లేదు. దీంతో ఆ ఇండ్లన్నీ బేస్మెంట్, వివిధ దశల్లో ఆగిపోయాయి. మరోవైపు గత ప్రభుత్వం ఎన్నికలు జరిగే ముందు గృహలక్ష్మి పథకం ను ప్రారంభించింది. ఈ పథకంలో భాగంగా ఇండ్లు లేని లబ్ధిదారుల కు రూ. 3లక్షలు సాయం చేస్తామని ప్రభుత్వం చెప్పింది. అయితే, బేస్మెంట్ మొదలు పెట్టే సమయానికి ఎన్నికల షెడ్యూల్ రావడం తో ప్రభుత్వం సాయం అందించ లేదు. దీంతో ఆ ఇండ్ల నిర్మాణాలు పూర్తి కాలేదు. ఇలా రాష్ట్ర వ్యాప్తం గా 9 వేల మంది ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వారందరికీ ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా లబ్ధి చేకూర్చాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకున్న కోడేరు పోలీసులు

కోడేర్, ఫిబ్రవరి 17 (విజన్ ఆంధ్ర) : నాగర్ కర్నూల్ జిల్లా కోడేరు మండలంలోని నర్సాయి పల్లి గ్రామ శివారులో రాత్రి సమయంలో ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా దొంగతనంగా ఇసుకను తరలిస్తున్న జాన్డీర్ కంపెనీకి చెందిన ట్రాక్టర్ : టి.జి 32 టి 1546 సీజ్ చేసి, అట్టి ఇసుక ట్రాక్టర్ డ్రైవర్ అయిన ముడావత్ బలరాం, నాగర్ల బండ తండా వీపనగండ్ల మండలం కు చెందిన వ్యక్తి పై కేసు నమోదు చేసినట్లు కోడేర్ ఎస్.ఐ యన్. వేణుగోపాల్ తెలిపారు.



## గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి అంకిత భావంతో కృషి చేయాలి

### మహిళా సర్పంచుల శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి



3 పేజీలో...

## జగిత్యాల జిల్లాకేంద్రంలోని టవర్ సర్కిల్ వద్ద ఘనంగా కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు



జగిత్యాల ఆర్ సి : తెలంగాణ సాధకుడు ,తెలంగాణ జాతిపిత,మాజీ ముఖ్యమంత్రి బి ర స్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (ఖజ=) పుట్టిన రోజు పురస్కరించుకొని అర్ధరాత్రి 12 గంటలకు సమయంలో జగిత్యాల పట్టణంలోని టవర్ సర్కిల్ వద్ద జగిత్యాల బి ఆర్ ఎస్ శ్రేణులతో కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేసి శు భాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ ఎల్ రమణ ఈ కార్యక్రమంలో దీ=ూ నాయకులు దావ సురేష్ , యువ నాయకులు ఎల్ కార్తికేయ మరియు రాయికల్ మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్ (రవి),జగిత్యాల కౌన్సిలర్స్ బి ర స్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్న సన్నిధిలో కేసీఆర్ జన్మదిన వేడుకలు



మల్యాల. ఫిబ్రవరి 17( విజన్ ఆంధ్ర): భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు మల్యాల మండలం కొండగట్టులో ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు వైభవంగా జరిగాయి.కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో కేసీఆర్ పేరున సుంకే రవిశంకర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, కేసీఆర్ గారు సంపూర్ణ ఆరోగ్యంతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని స్వామివారిని వేడుకున్నారు. అనంతరం కొండగట్టు స్టేజి వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య కేసీఆర్ జన్మదిన కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేసీఆర్ చేసిన అభివృద్ధిని, సంక్షేమ పథకాలను గుర్తుచేసుకుంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జనగం శ్రీనివాస్ సింగిల్ విండో చైర్మన్ సాగర్ రావు, మధుసూదనారావు, మాజీ మండల కో అప్షన్ అజారుద్దీన్,సర్పంచ్ లు బద్దం తిరుపతి రెడ్డి, రౌత్ రవి,ఒగులపూర్ మల్లేశం, నగేష్, మాజీ ఎంపీపీ శ్రీలత, సంఘ సత్తన్న, రాజేశం, దొంతరవు శేఖర్, బెజ్జంకి చిన్న దుర్గయ్య, స్వామి గౌడ,దశరథం, రాజేందర్, కోరుట్ల రవీందర్, రియాజ్, అనిల్ రెడ్డి, అమీర్ సబ్, సత్య రెడ్డి, మిల్కురి మల్లారెడ్డి, గుర్రం మల్లేశం, పంజాల శ్రీనివాస్, దూడ సురేష్, జేఎస్ గౌడ్, చంద్రయ్య, శ్రీనివాస్, నగేష్, తిరుపతి గౌడ్, రమేష్ పోచంపెల్లి రాజమల్లు కాంతయ్య అన్నపు తిరుపతి, త్రినాథ్, చందు, అరుణ్, దండిక రాజేశం,మండల తాజా మాజీ ప్రతినిధులు గ్రామశాఖ అధ్యక్షుడు లు పాల్గొన్నారు.

## మొలంగూర్ శివాలయం కమిటీ అధ్యక్షునిగా మహేష్....

### గౌరవ అధ్యక్షులుగా గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్..



విజన్ ఆంధ్ర :శంకరపట్నం: కోరిన కోరికలు తీర్చి శివయ్య నా ఆపదలను కడతేర్చావయ్యా అంటూ కొలిచే భక్తుల ఇండ్లలో కొంగు బంగారం వెలిసే పురాతనమైన బలంగూర్ గ్రామంలో గల శ్రీ భవాని శంకరా స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులుగా గాజుల మహేష్ ను ఏకగ్రీవంగా మంగళవారం నియామకం చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు బంగిమఠం నాగయ్య, శివప్రసాద్ మాట్లాడారు. కాకతీయ, నైజాం కాలం నాటి ఊరుకు ఈశాన్యంగా వెలసిన భవాని శంకర స్వామి దేవాలయం కమిటీ ని గ్రామస్తుల సమక్షంలో నియామకము చేసినట్లు పేర్కొన్నారు. ఆలయ కమిటీ అధ్యక్షులుగా గాజుల మహేష్, గౌరవ అధ్యక్షులుగా గ్రామ సర్పంచ్ కుదరి రాజు ,ఉపసర్పంచ్ దండు రాజేష్, ఉపాధ్యక్షులుగా రాయిని వెంకట్, ప్రధాన కార్యదర్శిగా రాయిని రమేష్, కోశాధికారిగా చీకట్ల సతీష్ కార్యనిర్వాహక కార్యదర్శిగా నల్ల రవీందర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా, వాలే బాబు, బొగ అరుణ్ ,చిరుత ప్రవీణ్, వావిలాల సత్యనారాయణ , కదిరే కొమురయ్య,అన్నం బుచ్చి రెడ్డి , మరాఠి సుమతి ,జంపాల చిట్టిబాబు , చిట్ల శ్రీరాములు , కన్నం సదానందం , మాచర్ల కుమార్ , పొద్దుటూరి నాగరాజు , దాసరపు సాగర్, చికట్ల శ్రీనివాస్, ముఖ్య సలహాదారులు, నరహరి బుచ్చి రెడ్డి, ఆకుల మల్లయ్య , జక్కాని సంజయ్ , గాజుల అరవింద్ , చికట్ల నవీన్ , గాజుల వినయ్ , చిరుత కిషోర్ , గాజుల శ్రీకాంత్ , గాజుల అభిషేక్ లను లను సమావేశంలో ఏకగ్రీవంగా నియామకము చేసినట్లు ఆలయ ప్రధాన అర్చకులు శివప్రసాద్ తెలిపారు.

## ఘనంగా నసురుల్లాబాద్ మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

### నెమలి సాయిబాబా ఆలయంలో కెసిఆర్ పేరు మీద ప్రత్యేక పూజలు, అర్చనలు చేయించిన నాయకులు...



బాన్సువాడ ఫిబ్రవరి 17 (విజన్ ఆంధ్ర). ఘనంగా నసురుల్లాబాద్ మండల కేంద్రంలో మంగళవారం మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుడిసెల నరసింహులు గౌడ్ ఆధ్వర్యం లో నిర్వహించారు. నసురుల్లాబాద్ మండల కేంద్రం లో తెలంగాణ రాష్ట్ర సాధకు లు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బి ఆర్ ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ జన్మదినం సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యం లో కేక్ కటింగ్ చేయడం జరిగింది. నెమలి సాయిబాబా మందిరం లో కెసిఆర్ పేరు న అర్చన చేసి నసురుల్లాబాద్ గ్రామం లో అంగన్వాడి స్కూల్లో పిల్లలకు పండ్ల మిఠాయిలు పంచడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులు గా బాన్సువాడ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ షేక్ జుబేర్, రైతు బంధు మాజీ జిల్లా అధ్యక్షుడు అంజిరెడ్డి, మాజీ జెడ్పిటిసి రత్నకుమార్, గాండ్ల కృష్ణ, మట్ట రమేష్, సూరి, మండల నాయకులు గుడిసెల నరసింహులు గౌడ్, టేకుర్ల సాయిలు, మైలారం మాజీ సర్పంచ్ మహేందర్, వెంకట్ సార్, లక్ష్మణ్, రమేష్, భూమయ్య, రాము, కుమార్, సాయిలు, రాజు, రాథోడ్, షఫీ, దత్తు, అక్బర్, అల్లం రాములు, భాస్కర్, పోచయ్య, గంగాధర్, కార్తీక్, సాయిలు ఈ కార్యక్రమాల లో పార్టీ నాయకులు కార్యకర్త లు కేసీఆర్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## కొడుకును హతమార్చిన తండ్రి

### మద్యానికి బానిసై ఇబ్బంది పెట్టినందుకే హత్య చేశానని ఒప్పుకున్న తండ్రి



మానకొండూర్/ విజన్ ఆంధ్ర : కరీంనగర్ జిల్లా మానకొండూరులో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. కన్న తండ్రే కుమారుడిని దారుణంగా హత్య చేసిన సంఘటన ప్రజలలో కలకలం రేపింది మంగళవారం ఉదయం పూరం కనకయ్య అనే వ్యక్తి మరో వ్యక్తితో కలిసి మానకొండూరు పోలీస్ స్టేషన్‌కు చేరుకుని, తన కుమారుడు పూరం శ్రీనివాస్ (35)ను తానే హత్య చేసినట్లు ఒప్పుకున్నాడు. అనుమానం కలిగిన పోలీసులు వెంటనే అతనితో పాటు వచ్చిన వ్యక్తిని తీసుకుని ఘటనాస్థలానికి వెళ్లి పరిశీలించారు. అక్కడ శ్రీనివాస్ తలపై తీవ్ర గాయాలతో మృతదేహంగా కనిపించాడు. పోలీసుల విచారణలో వెలుగులోకి వచ్చిన వివరాల ప్రకారం, శ్రీనివాస్‌కు వివాహం కాలేదు. శ్రీనివాస్ ప్రతిరోజూ మద్యం సేవించి వచ్చి తండ్రితో గొడవపడుతుండేవాడని, ఈ కారణంగా ఇంట్లో తరచూ వివాదాలు నెలకొనేవని సమాచారం. సోమవారం రాత్రి కూడా మద్యం సేవించి వచ్చి తండ్రితో వాగ్వాదానికి దిగినట్లు తెలిసింది. అనంతరం రాత్రి నిద్రలో ఉన్న సమయంలో ఇంటి పక్కనే ఉన్న బండరాయితో తలపై బలంగా కొట్టడంతో శ్రీనివాస్ అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు భావిస్తున్నారు.ఈ ఘటనపై మరో కుమారుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## రైల్వే అండర్ బ్రిడ్జిని తక్షణమే పూర్తి చేయాలి

### సిపిఎం నగర కార్యదర్శి రామమోహన్



కడప, ఫిబ్రవరి 17 (విజన్ ఆంధ్ర) కడప నగరంలో విశ్వనాథపురం రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలని సిపిఎం కడప నగర కార్యదర్శి. రామమోహన్ అధికారులను హెచ్చరించారు మంగళవారం ఉదయం కడప నగరంలోని విశ్వనాథపురం లో ఉన్న ఎస్ఎల్ఎన్ ఫంక్షన్ హాల్లో ఆయా ప్రాంత ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా రామమోహన్ మాట్లాడుతూ జిల్లా అధికార యంత్రాంగం తక్షణమే పెండింగ్లో ఉన్న రైల్వే బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తిచేసేందుకు చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

భూ సేకరణకు నిధులను వెంటనే విడుదల చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు




## సీఎం కప్ జిల్లా స్థాయి పోటీలో సత్తా చాటిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు

### ...విద్యార్థులను అభినందించిన ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మరియు ఉపాధ్యాయులు

నేరేడుచర్ల ఫిబ్రవరి 17 విజన్ ఆంధ్ర : సీఎం కప్ జిల్లా స్థాయి పోటీల్లో నేరేడుచర్ల ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు 10వ తరగతి చదువుచున్న ఎస్ కే నియామత్,8వ తరగతి చదువుచున్న బంటు సాత్విక్ లు సూర్యపేట లో సోమవారం రోజున నిర్వహించిన సీఎం కప్" జిల్లాస్థాయి పోటీలలో వరుసగా లాంగ్ జంప్ 500మీ రన్నింగ్ లలో ప్రథమ బహుమతి సాధించి, ఈనెల20 నుండి హైదరాబాదులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించడంపట్ల హర్షం వ్యక్తంచేస్తూ ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, ఉపాధ్యాయులు విద్యార్థులను మరియు పిడి ఎం యాదగిరిలను పాఠశాలలో నేడు అభినందించారు విద్యార్థులు సత్తా చాటుతూ మరిన్ని విజయాలు సాధించాలని అభిలషించారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం సైదులు రషీద్ ఖాన్ జానకిరాములు వెంకటేశ్వరరావు అన్నపూర్ణ నరసింహారావు మాధవి నాగమణి హుస్సేన్ వెంకటేశ్వర్లు జానయ్య వెంకటరెడ్డి బికోజి రామ్మూర్తి బాలు శ్రీనివాస్ రెడ్డి వినోద్ సరస్వతి పాల్గొన్నారు

## బోరేగాంలో లేబర్ వర్క్ సైట్‌ను సందర్శించిన తానూర్ ఎంపీడీవో



తానూర్, ఫిబ్రవరి 17(విజన్ ఆంధ్ర): మండలంలోని బోరేగాం గ్రామ పంచాయతీ పరిధిలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను మంగళ వారం ఎంపీడీవో శ్రీధర్ సందర్శించి, పనుల పురోగతిని సమీక్షించారు, ఈ సందర్భంగా సర్పంచ్, ఏపీఓ, ఈసీలతో కలిసి మస్టర్లను క్షేత్ర స్థాయిలో ధృవీకరించారు, పనుల నాణ్యత, రికార్డుల నిర్వహణపై అధి కారులకు పలు సూచనలు చేశారు,కార్మికులకు పనులు కేటాయించడంలో, వేతనాల చెల్లింపులో ప్రభుత్వ నిబంధనలు పాటించాలని ఆదేశించారు,ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ , ఈజియస్ ఏపీఓ శివలింగయ్య, టీఏలు,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ పీఠం దక్కడములో సంజయ్ కీలక పాత్ర



నిజామాబాద్ ఫిబ్రవరి 17: (విజన్ ఆంధ్ర )మున్సిపల్ పీఠాన్ని దక్కించుకోవడంలో ధర్మపురి సంజయ్ అనుసరించిన "హిందూ–ముస్లిం భాయ్ భాయ్" నినాదం వ్యూహాత్మకంగా చాలా బాగా పనిచేసింది. ఇది కేవలం ఒక నినాదం మాత్రమే కాదు, నిజామాబాద్ వంటి సున్నితమైన రాజకీయ వాతావరణం ఉన్న నగరంలో ఒక బలమైన రాజకీయ అస్త్రంగా మారింది.

దీని ప్రభావాన్ని

నిజామాబాద్ నగరంలో దాదాపు 40% పైగా మైనారిటీ ఓట్లు ఉన్నాయి. గతంలో ఈ ఓట్లు బీఆర్ఎస్ మరియు ఎంఐఎం మధ్య చీలిపోయేవి. సంజయ్ "భాయ్ భాయ్" నినాదంతో కాంగ్రెస్ అందరినీ కలుపుకుపోయే పార్టీ అనే నమ్మకాన్ని కలిగించారు. దీనివల్ల ముస్లిం ఓటర్లు భారీగా కాంగ్రెస్ వైపు మొగ్గు చూపారు.

బీజేపీ "పోలరైజేషన్" కు విరుగుడు

బీజేపీ అభ్యర్థులు లేదా నాయకులు హిందుత్వ అజెండాతో ఓట్లను సమీకరించే ప్రయత్నం చేసినప్పుడు, దానికి ప్రతిగా సంజయ్ సామరస్య పూర్వక రాజకీయాలను తెరపైకి తెచ్చారు.

ఈ నినాదం వల్ల హిందూ ఓటర్లలోని సెక్యులర్ వర్గాలు మరియు మైనారిటీలు కాంగ్రెస్ గొడుగు కిందకు చేరారు.

ఇది విభజన రాజకీయాల కంటే అభివృద్ధి మరియు ఐక్యత ముఖ్యం అనే సందేశాన్ని ప్రజల్లోకి పంపింది.

3. ఎంఐఎం తో దోస్తీకి పునాది

మేయర్ పీఠం దక్కించుకోవడానికి అవసరమైన మ్యాజిక్ ఫిగర్ లేని సమయంలో, ఎంఐఎం మద్దతు తప్పనిసరి అయ్యింది.

– సంజయ్ ముందు నుంచే "భాయ్ భాయ్" నినాదంతో సాగడం వల్ల, ఎన్నికల తర్వాత ఎంఐఎంతో చేతులు కలపడం రాజకీయంగా పెద్ద విమర్శలకు తావివ్వకుండా (క్యాడర్ స్థాయిలో) సులభమైంది.

ఎంఐఎం కూడా కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వడానికి ఈ సానుకూల వాతావరణం ఒక సాకుగా నిలిచింది.

4. డి. శ్రీనివాస్ (డీఎస్) వారసత్వ కొనసాగింపు

ఆయన తండ్రి డి. శ్రీనివాస్ కూడా నిజామాబాద్‌లో అన్ని వర్గాలను కలుపుకుపోయే నాయకుడిగా పేరు తెచ్చుకున్నారు. సంజయ్ అదే పంథాను అనుసరించడం వల్ల పాత తరం ఓటర్లు కూడా ఆయనను ఆదరించడం జరిగింది.

# జనగామలో పోలీస్ మార్చ్

### –పాల్గొన్న డిసిపి రాజమహేంద్ర నాయక్



జనగామ ప్రతినిధి,(విజన్ ఆంధ్ర): జనగామ పట్టణంలో మంగళవారం సాయంత్రం డిసిపి రాజమహేంద్ర నాయక్ నేతృత్వంలో పోలీస్ మార్చ్ నిర్వహించారు. మంగళవారం జనగామలో మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నికల నేపథ్యంలో పట్టణంలో 163 బిఎన్ఎస్ సెక్షన్ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అమల్లో ఉంచారు. ఈ సెక్షన్ ప్రకారం ఐదుగురికి మించి గుమికూడడం నిషేధం. బుధవారం ఉదయం 6 గంటల వరకు ఈ సెక్షన్ అమలులో ఉంటుందని ర్యాలీలు, ఆందోళనలు పూర్తిగా నిషేధమని డిసిపి తెలిపారు. సోమవారం జరగాల్సిన మున్సిపల్ చైర్ పర్సన్ వైస్ చైర్మన్ ల ఎన్నికను కాంగ్రెస్ పార్టీ డిమాండ్ మేరకు రిటర్నింగ్ అధికారి, జనగామ ఆర్డీవో గోపిరామ్ మంగళవారం నాటికి వాయిదా వేసిన సంగతి తెలిసిందే. అయితే, ఎట్టకేలకు మంగళవారం మధ్యాహ్నం ఈ ఎన్నిక ముగిసింది. ఇందుకోసం పోలీస్ శాఖ పెద్దఎత్తున బందోబస్తు చేపట్టింది. ఈ బందోబస్తుకు హాజరైన పోలీస్ సిబ్బందితో ఈ మార్చ్ నిర్వహించి శాంతి భద్రతలపై ప్రజలకు సూచన చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ డిసిపి అంకిత్ కుమార్, జనగామ ఏఎస్పీ పండరీచేత నితిన్, వరంగల్ ఎస్పీ శుభం, కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి,హనుమకొండ ఏసీపీ నరసింహారావు,వర్ధన్నపేట ఏసీపీ నరసయ్య, స్టేషన్ ఘన్పూర్ ఏసిపి భీమ్ శర్మ ఏసీపీ సురేందర్, సిఐలు కిషన్,సత్యనారాయణ రెడ్డి, ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, అబ్బయ్య పలువురు ఎస్సైలు, స్పెషల్ పార్టీ పోలీస్ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి అంకిత భావంతో కృషి చేయాలి

నిజామాబాద్, ఫిబ్రవరి 17 :(విజన్ ఆంధ్ర )పల్లెల సర్వతోముఖాభివృద్ధికి అంకిత భావంతో కృషి చేస్తూ, మహిళా శక్తి సామర్థ్యాలను చాటాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపునిచ్చారు. నూతనంగా ఎన్నికైన మహిళా సర్పంచులకు జిల్లా కేంద్రంలోని న్యాక్ భవనంలో మంగళవారం ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్వయంగా సర్పంచుల అధికారాలు, విధులు, బాధ్యతల గురించి వివరిస్తూ అవగాహన కల్పించారు. ఐదు రోజుల పాటు కొనసాగే శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అన్ని రంగాలలో మహిళలకు ప్రాతినిధ్యం కల్పించాలనే సదుద్దేశ్యంతో స్థానిక సంస్థలలో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని మహిళా సర్పంచులు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకుని, గ్రామాలలో సమర్థవంతమైన పాలనను అందిస్తూ రిజర్వేషన్లకు సార్థకత చేకూర్చాలని హితవు పలికారు. గ్రామ పాలనలో కుటుంబ సభ్యుల జోక్యానికి అవకాశం ఇవ్వకుండా, గ్రామ ప్రథమ పౌరులుగా గౌరవాన్ని పెంపొందించుకోవాలని, ఇది భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులకు ఆస్కారం కల్పిస్తుందని అన్నారు. నిధులు, విధులను సక్రమంగా వినియోగిస్తూ, అందరి సమన్వయంతో గ్రామాల సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా పని చేయాలని మార్గనిర్దేశం చేశారు. ప్రజల అవసరాలను గుర్తిస్తూ, ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాల్సిన గురుతర బాధ్యత సర్పంచులపై ఉందని సూచించారు. తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలలు, కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, రెసిడెన్షియల్ స్కూల్స్, అంగన్వాడి కేంద్రాలు వంటి వాటిని సందర్శిస్తూ, ఏవైనా లోటుపాట్లు ఉంటే అధికారుల దృష్టికి తెచ్చి వాటిని సవరించేందుకు కృషి చేయాలన్నారు. గ్రామాల ప్రగతి కోసం సర్పంచ్ లకు జిల్లా యంత్రాంగం తరఫున పూర్తి స్థాయిలో తోడ్పాటును అందిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. బాల్య వివాహాలు వంటి దురాచారాల నిర్మూలనకు కృషి చేయాలన్నారు.

ప్రజలతో మమేకమై పారదర్శకంగా పాలన సాగించాలని, గ్రామంలో నెలకొని ఉన్న పరిస్థితులపై పూర్తి అవగాహనను ఏర్పర్చుకుంటే సమస్యలను పరిష్కరించేందుకు వీలుంటుందని సూచించారు. పన్నులు, ఇతర స్థానిక వనరుల ద్వారా సమకూరే ఆదాయ వనరులపై దృష్టిని కేంద్రీకరించాలని, ఆదాయం సమకూరితే ప్రజోపయోగ పనులను చేపట్టి మౌలిక సదుపాయాలను మరింతగా మెరుగుపర్చుకోవచ్చని అన్నారు. ప్రభుత్వ భూముల ఆక్రమణకు గురి కాకుండా చూడాలని, వినూత్న ఆలోచనలతో పల్లెల ప్రగతికి పాటుపడుతూ మంచి గుర్తింపు పొందాలని సూచించారు. సమర్థవంతంగా విధులు నిర్వర్తించిన 10 మంది సర్పంచులను ఉత్తమ సర్పంచులుగా ఎంపిక చేసి సన్మానిస్తామని ప్రకటించారు. అంతేకాకుండా ఆదర్శ గ్రామంగా గుర్తింపు పొందిన గంగాదేవిపల్లి సందర్శనకు అధ్యయన యాత్ర కోసం పంపిస్తామని అన్నారు. శిక్షణా తరగతులలో చెప్పే ప్రతి అంశాన్ని చక్కగా ఆకళింపు చేసుకుని, గ్రామాలలో సమర్థవంతమైన పాలనను అందిస్తూ ప్రతి ఒక్కరూ ఉత్తమ సర్పంచులుగా గుర్తింపు పొందాలని కలెక్టర్ ఆకాంక్షించారు. శిక్షణా కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి డి.శ్రీనివాస్ రావు, ఏ.ఓ రాజాబాబు, డీ.ఎల్.పీ.ఓలు, ఆయా గ్రామాల మహిళా సర్పంచులు, మాస్టర్ ట్రైనర్లు పాల్గొన్నారు.

## డిగ్రీ ఫలితాలలో వాగ్దేవి విద్యార్థుల ప్రతిభ

ఇటీవల కాకతీయ యూనివర్సిటీ పరిధిలో విడుదల చేసిన డిగ్రీ ఫలితాలలో బోథ్ మండల కేంద్రంలోని వాగ్దేవి డిగ్రీ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచారని కళాశాల కరస్పాండెంట్ ఇ.రాజశేఖర్ ప్రిన్సిపల్ ఆర్ శ్రీనివాస్ తెలిపారు.

1 వ సెమిస్టర్ లో బీఎస్సీ విభాగంలో షేక్ మరియా 8.6 పి.రవీందర్ సింగ్ 8.2 ఎన్. అపూర్వ 8.2 బిఏ విభాగంలో హర్దీప్ సింగ్ 8 గ్రేడ్లను 3వ సెమిస్టర్ బీఎస్సీ విభాగము లో ప్రీతి 8.8 ఆర్.చందన 8.4 బిఏ విభాగంలో తహసీన్ 8.6 5వ సెమిస్టర్ బీఎస్సీ విభాగములో సాయి కీర్తి 7.6 మెహరీన్ ఫాతిమా 7.6 చామంతి 7.1 బిఏ విభాగంలో దర్బార్సింగ్ 6.3 గ్రేడ్లను సాధించినట్లు వారు తెలిపారు ఈ సందర్భంగా విద్యార్థులకు వారి పోషకులకు అభినందనలు తెలియజేశారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



బోధన్, ఫిబ్రవరి17 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి,బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కేసీఆర్ జన్మదిన వేడుకలు బోధన్ పట్టణ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఆయన జన్మదినం పురస్కరించుకొని పట్టణంలోని జిల్లా ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్లు అశోక్ రెడ్డి, లక్మి, నాయకులు బెంజర్ గంగారాం మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్లిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగుల రవిశంకర్ గౌడ్, శంకర్ గౌడ్, నరేష్, హరిశంకర్, బోదు శంకర్, శివ, కన్ను గౌడ్, సాగర్, జకీర్, రవి, సాయిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేసీఆర్ జన్మదినం సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన బిఅర్ఎస్ నాయకులు బాసు శ్యామల హనుమంతు నాయుడు, బీఎస్.కేశవ్

గద్వాల ఫిబ్రవరి 17(విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నందు తెలంగాణ రాష్ట్ర సాధకులు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ 72వ జన్మదినం సందర్భంగా బాసు హనుమంతు నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని మాజీ మున్సిపల్ బిఎస్.కేశవ్ తో కలిసి బాసు శ్యామల హనుమంతు నాయుడు ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు.తరువాత శ్రీ కళ్యాణ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ట్రస్ట్ వారిని శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిఅర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గోన్నారు.

## ఘనంగా కెసిఆర్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించిన అయిజ బిఆర్ఎస్ శ్రేణులు

అలంపూర్ ఫిబ్రవరి 17 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముందుగా పాత బస్టాండ్ నుంచి తెలంగాణ చౌరస్తా వరకు టిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఆ తర్వాత బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అయిజ మున్సిపాలిటీ చైర్మన్ సీఎం సురేష్, వైస్ చైర్మన్ నర్సింహులు, కౌన్సిలర్లు, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ రాజేశ్వరి, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జగదాంబ సేవాలాల్ మందిర 11 వ వార్షికోత్సవ వేడుకలు

బాన్సువాడ ఫిబ్రవరి 17 (విజన్ ఆంధ్ర). ఘనంగా జగదంబ సేవలాల్ మందిర 11వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం నిర్వహించారు. బాన్సువాడ నియోజకవర్గం, వర్ని మండలం సేవాలాల్ తండా, డిపో తండాలో జరిగిన శ్రీ జగదాంబ దేవి, శ్రీ సేవాలాల్ మహారాజ్ మందిరం 11 వ వార్షికోత్సవం సందర్భంగా ముఖ్య అతిధి గా హాజరైన మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి. పాల్గొన్న వర్ని మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, సేవలాల్ తండా, డిపో తండా నాయకులు పీర్యనాయక్, గోపి నాయక్, కారోబారిలు రవి నాయక్, బన్సీ నాయక్ బంజారా సోదర సోదరీమణులు. మొదట గా శ్రీ జగదంబా మాత - సేవాలాల్ మహరాజ్ ఆలయాల లో ప్రత్యేక పూజలు చేసి అనంతరం ఉదయం నుంచి జరుగుతున్న యాగం చివరి ఘట్టం మహా పూర్ణాహుతి కార్యక్రమం లో పాల్గొన్న పోచారం భాస్కర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఆలిండియా బంజారా సేవ సంఘం అధ్యక్షుడు బధ్యానాయక్, వివిధ గ్రామాలకు చెందిన గిరిజన సోదరులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## బోథ్ గ్రామంలో విద్యుత్ సరఫరా సమస్యకు తక్షణ పరిష్కారం

### - రైతులు ఆందోళన చెందవద్దు

బోథ్ గ్రామంలోని వ్యవసాయ విద్యుత్ సరఫరాలో ఇటీవల సాంకేతిక కారణాల వల్ల తాత్కాలిక అంతరాయం ఏర్పడిన విషయం తెలిసిందే. ఈ అంశాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు మరియు నాయకులు వెంటనే సంబంధిత విద్యుత్ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

ఈ సందర్భంగా ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్ స్వయంగా విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ (రాజు) తో మాట్లాడి, సమస్యను అత్యవసరంగా పరిష్కరించాల్సిందిగా కోరారు. ఆయన చొరవతో అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు చేపట్టారు.

విద్యుత్ శాఖ అధికారుల సమన్వయంతో ప్రస్తుతం విద్యుత్ సరఫరా సాధారణ స్థితికి చేరుకుంది. పంట చేతికొచ్చే ఈ కీలక సమయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుదిట్టమైన పర్యవేక్షణ నిర్వహిస్తోంది.



భవిష్యత్తులో ఇలాంటి అంతరాయాలు పునరావృతం కాకుండా శాశ్వత చర్యలు తీసుకునేందుకు కూడా ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. అవసరమైతే కొత్త విద్యుత్ స్తంభాలు (పోల్స్) ఏర్పాటు చేయడం, అదనపు లైన్లు వేయడం వంటి మౌలిక వసతుల అభివృద్ధి పనులు కూడా చేపట్టబడతాయి.

-అందువల్ల రైతులు ఎలాంటి ఆందోళనకు లోనుకాకుండా తమ సాగు కార్యక్రమాలను కొనసాగించగలరు. తప్పుడు ప్రచారాలు, అపోహలను నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రికేసీఆర్ జన్మదిన వేడుకలు

### అలుపెరగని పోరాటాలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఏకైక నాయకుడు కేసీఆర్

### మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

నడిగూడెం,ఫిబ్రవరి 17( విజన్ ఆంధ్ర): స్వరాష్ట్ర సాధన లక్ష్యంగా 12 ఏళ్లు శాంతియుత మార్గంలో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఏకైక గొప్ప నాయకుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు అని అన్నారు. మంగళవారం రోజు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 72వ జన్మదిన వేడుకలను మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో గల సాయిబాబా మందిరంలో కెసిఆర్ జన్మదిన సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలో నిర్వహించిన కెసిఆర్ జన్మదిన వేడుకలకు ముఖ్యఅతిథిగా కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ హాజరై కేక్ కట్ చేసి కెసిఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం కెసిఆర్ జన్మదిన సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూసాధించిన తెలంగాణ రాష్ట్రంలో ప్రజల మద్దతుతో ముఖ్యమంత్రి గా బాధ్యతలు చేపట్టి ప్రజలకు అవసరమైన అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసి కరువు నేలను సిరుల తెలంగాణగా మార్చి దేశంలోనే తెలంగాణను ప్రథమ స్థాయిలో నిలిపారని పేర్కొన్నారు.ప్రస్తుతం రాష్ట్ర ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, రాబోయే రోజుల్లో తప్పకుండా మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పల్ల నర్సిరెడ్డి,కరివిరాల సర్పంచ్ మారోజు పార్వతమ్మ,గ్రామ శాఖ అధ్యక్షులు బోనగిరి ఉ



పేందర్,కార్యదర్శి కాసాని సతీష్,యూత్ నాయకులు మేకల వీరబాబు,వార్డు సభ్యులు దున్న మనీషా, పోలబోయిన విజయ, కాసాని శైలజ,టిఆర్ఎస్ నాయకులుఅనంతల ఆంజనేయులు,దున్న సుధాకర్,నూనె నాగన్న, అనంతల మహేష్, పోలంపల్లి వెంకన్న,బోల్లం శ్రీనివాస్,వల్లెపు శ్రీనివాస్, ఆర్ఎంపి సైదులు,నక్క సైదులు,ఎస్ కే జలీల్, కురాకుల కృష్ణమూర్తి, మేకల గంగరాజు,కాసాని ఉపేందర్ దున్నా రవి, ఆయా గ్రామాల వార్డు సభ్యులు,గ్రామ శాఖ అధ్యక్షులు,మండల నాయకులు,పార్టీ కార్యకర్తలు మురళీకృష్ణ, ఎస్ కే జానీ,తంగెళ్ళ మహేష్,మండవఅనిల్, బడుగుల వెంకటేష్, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడలో గులాబీ సంబరం ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

### భీమన్న సన్నిధిలో కోడెమొక్కు: కేసీఆర్ పేరిట ప్రత్యేక పూజలు చేసిన బిఆర్ఎస్ శ్రేణులు

వేములవాడ టౌన్ ఫిబ్రవరి 17 (విజన్ ఆంధ్ర) తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను వేములవాడ పట్టణ బిఆర్ఎస్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులంతా కలిసి స్థానిక భీమేశ్వర ఆలయాన్ని సందర్శించారు. చంద్రశేఖర రావు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ భీమేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కోడెమొక్కు చెల్లించుకున్నారు.

?అనంతరం పట్టణంలోని తెలంగాణ చౌక్ వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున గుమిగూడి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా "జై కేసీఆర్.. జై జై కేసీఆర్.. లాంగ్ లీవ్ కేసీఆర్" అంటూ చేసిన నినాదాలతో తెలంగాణ చౌక్ మార్మోగింది. గులాబీ జెండాలతో పార్టీ శ్రేణులు చౌక్ ప్రాంతాన్ని సందడిగా మార్చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో తెలంగాణకు ప్రతినిధిగా ఎంపికైన సర్పంచ్ శ్రీనివాస్ కు ఘన సన్మానం



విజన్ ఆంధ్ర, ముస్తాబాద్ రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన సర్పంచ్ శ్రీనివాస్ జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం గ్రామానికి గర్వకారణంగా నిలిచింది. భారత జాతీయ మానవ హక్కుల మండలి (హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా) జిల్లా అధ్యక్షులుగా కొనసాగుతూ ప్రజల హక్కుల పరిరక్షణ కోసం సేవలందిస్తున్న ఆయనను ఇటీవల జాతీయ స్థాయిలో తెలంగాణ రాష్ట్రం నుంచి ఎంపిక చేసిన ఇద్దరు సభ్యుల్లో ఒకరిగా ఎంపిక చేశారు. గ్రామానికి జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చిన సందర్భంగా పోతుగల్ గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రత్యేక సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, యువకులు పాల్గొని సర్పంచ్ శ్రీనివాస్‌కు శాలువా కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ కోల కృష్ణ గౌడ్ మాట్లాడుతూ, గ్రామ స్థాయి నుంచి జాతీయ స్థాయికి ఎదిగి ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా సేవలందించడం అభినందనీయమని అన్నారు. వార్డు సభ్యులు జంగరాజు, మేరుగు కిరణ్, చీకోటి మహేష్, వరి వెంకటేష్, బొబ్బిలి రాజశేఖర్, చెంగలి బాలు తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు. మానవ హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం, ప్రజల సమస్యల పరిష్కారంలో మరింత చురుకుగా పనిచేసి గ్రామం, జిల్లా పేరు దేశవ్యాప్తంగా నిలబెట్టాలని గ్రామ ప్రజలు ఆకాంక్షించారు. జాతీయ స్థాయిలో బాధ్యతలు రావడం తనకు గౌరవంతో పాటు మరింత బాధ్యతను పెంచిందని, ప్రజల కోసం మరింత అంకితభావంతో పనిచేస్తానని సర్పంచ్ శ్రీనివాస్ తెలిపారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

గంభీరావుపేట ఫిబ్రవరి 17 (విజన్ ఆంధ్ర)గంభీరావుపేట మండల కేంద్రంతో పటు అన్ని గ్రామాలలోఘనంగా కేసీఆర్ 72వ జన్మదిన వేడుకలను నిర్వహించారు. గోరంట్ల గ్రామంలో మాజీ కేడిసిసి బి చైర్మన్ కొండూరి రవీందర్ రావు సాయిబాబా ఆలయంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. గంభీరావుపేట మండల కేంద్రంలోబీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాప గారి వెంకటస్వామి గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులతో కలిసి మంగళవారం తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కేక్ కట్ చేసి సంబరాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్లకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ సాధించడంతోపాటు తెలంగాణ రూపురేఖలను మార్చేసిన ఘనత కేసీఆర్కే దక్కుతుందన్నారు. తెలంగాణకు మార్గదర్శి, జాతిపిత కేసీఆర్ అని ఆయన కొనియాడారు. తెలంగాణ ఉన్నంతకాలం ఆయన చేపట్టిన కార్యక్రమాలు చిరస్థాయిగా నిలుస్తాయని అన్నారు. ఈ



కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ గౌరనేని నారాయణరావు, ఉప సర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి, వార్డు సభ్యులు ఎగదండి స్వామి, కరువారి శంకర్, గ్యార దేవరాజ్, ఎగదండి అర్జున్, బండి శ్రీమతి, చిలుక ప్రశాంత్ ,గోగు లింగం యాదవ్, శనిగరపు ఆనందం, గ్రామ శాఖ అధ్యక్షులు పెద్దవిని వెంకట యాదవ్, టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గందయాడపు రాజు, వహీద్, కుతుబ్, సింగారపు నాగరాజ్ గౌడ్, బరుకుటం తిరుపతి, తో పటుపార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సామాజిక సేవలో విశిష్ట కృషికి కుర్ర సావిత్రి ప్రతిష్టాత్మక సావిత్రిబాయి పూలే అవార్డు

విజన్ ఆంధ్ర, ముస్తాబాద్ : రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడెం గ్రామానికి చెందిన కుర్ర సావిత్రికి సామాజిక సేవా రంగంలో విశేష సేవలు అందించినందుకు ప్రతిష్టాత్మకమైన "సావిత్రి బాయి పూలే అవార్డు -- 2026" ప్రదానం చేశారు. సమాజ అభివృద్ధి కోసం నిరంతరం సేవలు అందిస్తూ ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్న ఆమె సేవలను గుర్తిస్తూ ఈ పురస్కారాన్ని అందజేశారు. సోమవారం (16-02-2026) సాయంత్రం హైదరాబాద్ నగరంలోని చిక్కడపల్లి ప్రాంతంలో ఉన్న త్యాగరాయ గానసభలోని కళా వెంకట దీక్షితులు హాల్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆర్. కిష్టయ్య చేతుల మీదుగా ఈ అవార్డును సావిత్రికి అందజేశారు. వివిధ రంగాల్లో సేవలందిస్తున్న ప్రతిభావంతులను ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళా విద్యా ప్రేరణకర్త, సామాజిక సంస్కర్త అయిన సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో సమాజ సేవలో ముందుకు సాగుతున్న వ్యక్తులకు ఈ అవార్డును అందజేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో సామాజిక అవగాహన కార్యక్రమాలు, మహిళల సాధికారత, అవసరమైన కుటుంబాలకు సహాయం వంటి కార్యక్రమాల్లో సావిత్రి చురుకుగా పాల్గొంటూ ఆదర్శంగా



నిలుస్తున్నారని వారు పేర్కొన్నారు. డా. రాజా రామన్న ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు, సామాజిక కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు హాజరై సావిత్రిని అభినందించారు. గ్రామీణ మహిళలు కూడా సమాజ మార్పులో కీలక పాత్ర పోషించగలరని ఆమె సేవలు నిరూపిస్తున్నాయని వారు అన్నారు. ఈ అవార్డు తనపై మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులో కూడా సమాజ సేవను మరింత విస్తృతంగా కొనసాగిస్తూ అవసరమైన వారికి అండగా నిలుస్తానని కుర్ర సావిత్రి తెలిపారు. ఆమెకు గ్రామస్తులు, స్నేహితులు, సామాజిక కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా కెసిఆర్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించిన అయిజ బిఆర్ఎస్ శ్రేణులు



అలంపూర్ ఫిబ్రవరి 17 (విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా పాత బస్టాండ్ నుంచి తెలంగాణ చౌరస్తా వరకు టిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఆ తర్వాత బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అయిజ మున్సిపాలిటీ చైర్మన్ సీఎం సురేష్, వైస్ చైర్మన్ నర్సింహులు, కౌన్సిలర్లు, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ రాజేశ్వరి, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

గంభీరావుపేట ఫిబ్రవరి 17 (విజన్ ఆంధ్ర)గంభీరావుపేట మండల కేంద్రంతో పటు అన్ని గ్రామాలలోఘనంగా కేసీఆర్ 72వ జన్మదిన వేడుకలను నిర్వహించారు. గోరంట్ల గ్రామంలో మాజీ కేడిసిసి బి చైర్మన్ కొండూరి రవీందర్ రావు సాయిబాబా ఆలయంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. గంభీరావుపేట మండల కేంద్రంలోబీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాప గారి వెంకటస్వామి గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులతో కలిసి మంగళవారం తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కేక్ కట్ చేసి సంబరాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్లకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ సాధించడంతోపాటు తెలంగాణ రూపురేఖలను మార్చేసిన ఘనత కేసీఆర్కే దక్కుతుందన్నారు. తెలంగాణకు మార్గదర్శి, జాతిపిత కేసీఆర్ అని ఆయన కొనియాడారు. తెలంగాణ ఉన్నంతకాలం ఆయన చేపట్టిన కార్యక్రమాలు చిరస్థాయిగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ గౌరనేని నారాయణరావు, ఉప సర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి, వార్డు సభ్యులు ఎగదండి స్వామి, కరువారి శంకర్, గ్యార దేవరాజ్, ఎగదండి అర్జున్, బండి శ్రీమతి, చిలుక ప్రశాంత్ ,గోగు లింగం యాదవ్, శనిగరపు ఆనందం, గ్రామ శాఖ అధ్యక్షులు పెద్దవిని వెంకట యాదవ్, టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గందయాడపు రాజు,
వహీద్, కుతుబ్, సింగారపు నాగరాజ్ గౌడ్, బరుకుటం తిరుపతి, తో పటుపార్టీ నాయకులు పాల్గొన్నారు.


## 28వ-32వ వార్డులలో శ్రీ ఆంజనేయ స్వామి వార్లను దర్శించుకున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

గద్వాల ఫిబ్రవరి 17(విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని షెరెల్లీ వీధి 28వ వార్డ్ శ్రీ చౌలకాయ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులను పొందడం జరిగింది. షెరెల్లీవీధి 28వ వార్డ్ నందు ఆంజనేయ స్వామి దేవాలయం నందు గద్వాల ఎమ్మెల్యే దేవాలయం నందు నూతన షెడ్డు ను రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు చేశారు. ఎమ్మెల్యే కి కౌన్సిలర్ చంద్రశేఖర్ శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు. అనంతరం అమావాస్య సందర్భంగా ఆలయంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, భక్తులతో కలిసి ఎమ్మెల్యే భోజనం చేశారు.

అనంతరం 32వ వార్డ్ లో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం నందు అమావాస్య సందర్భంగా కౌన్సిలర్ ముత్యాల లక్ష్మి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యే కి కౌన్సిలర్ శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ



మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా దేవాలయం నందు షెడ్డు నిర్మాణం చేస్తామని చెప్పిన మాట ప్రకారం నిర్మాణం చేసి నేడు అమావాస్య సందర్భంగా అన్నదాన కార్యక్రమంలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. నూతన మున్సిపాలిటీ చైర్మన్ ఎన్నికైన సందర్భంగా కౌన్సిలర్ ప్రమాణ స్వీకారం అనంతరం మొట్టమొదటి కార్యక్రమం శ్రీ చౌలకాయ ఆంజనేయస్వామి దేవాలయం షెడ్డు ప్రారంభించడం చాలా సంతోషంగా ఉన్నది అని పేర్కొన్నారు. ఇదేవిధంగా భవిష్యత్తులో గద్వాల పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి గద్వాల పట్టణాలను ఆదర్శవంతంగా గద్వాల పట్టణంగా తీర్చిదిద్దంగా నా వంతు సాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు. పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి పటేల్ ప్రభాకర్ రెడ్డి, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు రాజశేఖర్ , మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి నరసింహులు యాదవ్, వైస్ చైర్మన్ శంకర్, కౌన్సిలర్స్ చంద్రశేఖర్, గోవిందు, సత్యం, ముత్యాల లక్ష్మి, మాజీ కౌన్సిలర్ మురళి ,ఇసాక్, నాయకులు సాయి శ్యామ్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, రిజ్వాన్, మొయినుద్దీన్, వినోద్ లోకేష్, రవి, ఎంకె.ప్రవీణ్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కారణజన్ముడు కేసీఆర్......

## పిడిగం నాగాయ ముదిరాజ్.....

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు...



నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రతినిధి,ఫిబ్రవరి17(విజన్ ఆంధ్ర); మండల కేంద్రంలో మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పిడిగం నాగయ్య ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సాధకుడు తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

చావు నోట్లో తలపెట్టి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమేనా అనే అనుమానాల మధ్య,ఒక్కడంటే ఒక్కడే తెలంగాణ వస్తది,అది బంగారు తెలంగాణగా మారుతదని నమ్మిండు. ఉక్కు సంకల్పం కలిగిన ఆ ఒక్కడే కేసీఆర్ అని ఉద్యమాల తెలంగాణను పదేళ్లలోనే ఉజ్వల తెలంగాణగా మార్చి, దేశానికే తలమానికంగా నిలిపిన ధీరుడు,తెలంగాణ ప్రజలు మరవని పేరు చెరగని గుర్తు,ముమ్మాటికి తెలంగాణ జాతిపిత కెసిఆర్ ని నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని కోరారు. ఈకార్యక్రమంలో యల్లాపురం సర్పంచ్ రావులపాటి రాజు,మండల సీనియర్ నాయకులు నాగేండ్ల వెంకటరెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి పోతుగంటి తిరుమల్,మండల రైతు విభాగవ అధ్యక్షులు పగడాల పెద్దిరాజు,మండల యువజన అధ్యక్షుడు జటావత్ రమేష్,మండల బీసీ సెల్ అధ్యక్షులు మేకపోతుల కార్తీక్,మండల ఎస్టీసెల్ మండల అధ్యక్షులు ఇస్లావత్ సిత్యా నాయక్,మునగాల జానకి రాములు,నల్లబోతు శంకర్,మండల విద్యార్థి విభాగం నాయకులు దుబ్బ కోటేష్,వీరబోయిన మల్లికార్జున్,లింగాల మొగులయ్య,మాజీ సర్పంచులు ఇస్లావత్ చందు నాయక్ కంసాని పురుషోత్తం,వడీత్య పాండు నాయక్,ఎర్రచెరువు తండ ఉపసర్పంచ్ రమావత్ రవి నాయక్,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జటావత్ చందర్,కోమల బుచ్చిబాబు,రాచమల్ల ఆంజనేయులు,నేలపట్ల సైదులు,పాతనబోయిన వనమాలు,ఇరిగి రవి,ముక్కమాల బొబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు -రవి నాయక్....

నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రతినిధి,ఫిబ్రవరి17విజన్ ఆంధ్ర); తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు జన్మదిన వేడుకలను మంగళవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకలను పురస్కరించుకుని పెద్దవూర మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడుడ చింతపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ జటవత్ రవినాయక్ ఆధ్వర్యంలో నాగార్జునసాగర్ టు హైదరాబాద్ హైవే రహదారిపై ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల సందర్బంగా కేక్ కట్‌చేసి,పండ్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కారణ జన్ముడు, తెలంగాణ ప్రదాత,బంగారు తెలంగాణ నిర్మాత కేసీఆర్ నిండు నూరేళు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని భగవంతున్ని కోరినట్లు తెలిపారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం,స్వయంపాలన లక్ష్యంగా ప్రాణాలకు తెగించి పోరాడిన ఉద్యమ నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. పద్నాలుగేళ్ల సుదీర్ఘ ఉద్యమానికి నాయకత్వం వహించి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన ఘనత ఆయనదేనని పేర్కొన్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం 24 గంటల ఉచిత విద్యుత్, రైతు బంధు,రైతు బీమా,మిషన్ భగీరథ వంటి సంక్షేమ–



–అభివృద్ధి పథకాల ద్వారా తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపిన దూరదృష్టి గల నాయకుడు కేసీఆర్ అని అన్నారు. అనంతరం బాణాసంచా పేల్చి నినాదాలతో హోరెత్తించారు. రాబోయే రోజుల్లో మళ్లీ తిరిగి కెసిఆర్ ప్రభుత్వం రాబోతుందని ఎవరు కూడ ఆధ్వర్యంలో పడకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ లింగయ్య యాదవ్, టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు రమావత్ రవి నాయక్,పోతునూరు సర్పంచ్ సంతోష్ రావు,బసిరెడ్డిపల్లి సర్పంచ్ తుడుం శ్రావణి రాకేష్,నాయనవాని కుంట సర్పంచ్ వినోద్,నాయక్ చలకుర్తి సర్పంచ్ సల్ల అంజిరెడ్డి,గోల్య,చందు నాయక్,టిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# “ధాత్రి” సాంగ్స్ పోస్టర్ ఆవిష్కరణ

నస్పూర్, ఫిబ్రవరి 17 (విజన్ ఆంధ్ర) : నస్పూర్‌కు చెందిన యువ నటుడు లక్కీ వెంకట్ హీరోగా నటిస్తున్న ధాత్రి సినిమా పాటల ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా శ్రీ లక్ష్మీ గణపతి శివ మార్కండేయ మహా దుర్గాదేవి ఆలయంలో విష్కరించారు. పవిత్ర వాతావరణంలో, భక్తిశ్రద్ధల మధ్య దేవాలయంలో ఈవేడుక నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆలయ అర్చకుల ఆశీస్సులతో జరిగిన ఈ కార్యక్రమంలో హీరో లక్కీ వెంకట్, హీరోయిన్ ఆధ్యా శర్మ, నిర్మాత, దర్శకుడు గిరి పయ్యావుల పాల్గొన్నారు. ఆధ్యాత్మిక వాతావరణంలో లక్కీ వెంకట్ చేతుల మీదుగా సినిమా ఆడియో విడుదల చేయడం చిత్ర బృందానికి మరింత శుభపరిణామంగా భావిస్తున్నారు. ఈసందర్భంగా చిత్రబృందం మాట్లాడుతూ... ధాత్రి చిత్రం కుటుంబ విలువలు, భావోద్వేగాలు, సామాజిక సందేశంతో రూపొందుతున్నదని తెలిపారు. సంగీతం ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉండబోతుందని, పాటలు కథకు బలాన్నిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. హీరో లక్కీ వెంకట్ మాట్లాడుతూ... ఈ సినిమా తనకు ఎంతో ప్రత్యేకమని, ప్రేక్షకుల ఆశీర్వాదం, ఆదరణతో చిత్రం విజయవంతం కావాలని



కోరుకుంటున్నట్లు తెలిపారు. హీరోయిన్ ఆధ్యా శర్మ కూడా కథలో తన పాత్రకు మంచి ప్రాధాన్యం ఉందని, ప్రేక్షకులు తప్పకుండా ఆదరిస్తారని నమ్మకం వ్యక్తం చేశారు. పవిత్ర దేవాలయంలో ఆడియో ఆవిష్కరణ జరగడం చిత్రానికి మంచి శుభారంభంగా భావిస్తూ, త్వరలోనే సినిమా విడుదల తేదీని ప్రకటించనున్నట్లు చిత్ర యూనిట్ వెల్లడించింది. ధాత్రి చిత్రం ప్రేక్షకుల హృదయాలను తాకే భావోద్వేగ కథతో, హృద్యమైన సంగీతంతో మంచి విజయం సాధిస్తుందని సినీ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.

# ఇంటి పన్ను వసూళ్లలో కార్యదర్శులు వేగవంతం చేయాలి...

## ఎంపిఓ మల్లెల రవీంద్ర ప్రసాద్

కారేపల్లి,ఫిబ్రవరి 17(విజన్ ఆంధ్ర) : మండల పరిధిలోనీ 41 గ్రామపంచాయతీలలో విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శులు ఇంటి పన్ను వసూళ్లలో వేగవంతంగా చేపట్టాలని ఎంపీఓ మల్లెల రవీంద్ర ప్రసాద్ సూచించారు. మంగళవారం మండల పరిధిలోనీ పలు పంచాయతీలలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా అప్పాయి గూడెం గ్రామపంచాయతీలో పంచాయతీకి సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో ఇంటి పన్ను వసూళ్లలో వేగవంతం పెంచి జిల్లాలోనే నూటికి నూరు శాతం వసూళ్లలో మొదటి స్థానంలో కారేపల్లి మండలం ఉండేలా కృషి చేయాలన్నారు. ఇంటి పన్ను వసూళ్లలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. మండలంలోని పలు గ్రామపంచాయతీలలో గల డంపింగ్ యార్డులు, పల్లె ప్రకృతి వనాలను ఆయన పరిశీలించారు. అప్పాయిగూడెం గ్రామంలో నిర్మాణం జరుగుతున్న గ్రామపంచాయతీ కార్యాలయ పనులను ఆయన పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌తో ఫోన్లో సంప్రదించి తెలిపారు. క్యూరింగ్ చేయాలని, భవనిర్మాణ పనులు పటిష్టంగా చేపట్టాలని ఆయన సూచించారు. ఆయన వెంట ఆయా పంచాయతీలకు సంబంధించిన కార్యదర్శులు, మల్టీపర్పస్ వర్కర్లు ఉన్నారు.



# డ్రైనేజీ నిర్మాణానికి భూమి పూజ ఎన్నికల వరకే రాజకీయాలు

## -ఎన్నికల అనంతరం అభివృద్ధే లక్ష్యం

## -వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ

గంభీరావుపేట ఫిబ్రవరి 17 (విజన్ ఆంధ్ర):తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒక ప్రక్కన ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందించడంతోపాటు గ్రామాల అభివృద్ధికి కావాల్సిన నిధులను సమకూరుస్తుందని అందులో భాగంగా మంగళవారం రోజున గంభీరావుపేట మండలం దమ్మనపేట గ్రామంలో సిఆర్ఆర్ నిధుల ద్వారా మంజూరు అయిన 40 లక్షల నిధులతోటి మురికి కాలువ మరియు సిసి రోడ్డు నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ దుంపల చంద్రశేఖర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో భూమి పూజ చేయడం జరిగింది ఈ సందర్భంగా గెలుపోటములు సహజమని ఎవరు గెలిచామని కాదు అభివృద్ధి నీ ముందుకు తీసుకు వెళ్తున్నామా లేదా అని ఆలోచనకొద్దీ పని చేస్తున్నట్లు తెలిపారు రానున్న రోజుల్లో మరిన్ని నిధులతోటి దమ్మన్నపేట గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి



సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ముందుకు వెళ్తామని పునరుద్ఘాటించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్ గ్రామ శాఖ అధ్యక్షుడు బలరాం రెడ్డి గ్రామ ఉపసర్పంచ్ హమీద్ వార్డు సభ్యులు ఎంపీడీవో అధికారులు కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి మూల రామచంద్రారెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వైస్ చైర్మన్ మాల నర్సింహులు కి సన్మానం చేసిన టీ.టీ.దొడ్డి మాజీ సర్పంచ్ శివకుమార్


అలంపూర్ ఫిబ్రవరి 17 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం అయిజ మున్సిపాలిటీ పరిధిలో నూతన మున్సిపాలిటీ వైస్ చైర్మన్ మాల నర్సింహులు ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా మంగళవరం టి.టీ.దొడ్డి మాజీ సర్పంచ్ శివకుమార్, వెంకటేష్, అమ్రేష్ , కిష్టప్ప, నరసింహులు, గోపాల్ పూలమాల వేసి, శాలువతో సత్కరించారు.



ఛత్రపతి శివాజీ జయంతి శోభాయాత్రకు

# అందరు అహ్వానితులే

విశ్వహిందూ పరిషత్- భజరంగ్ దళ్,శంభూనాథ్ యువ సేవక్




గద్వాల ఫిబ్రవరి 17(విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో విశ్వహిందూ పరిషత్- భజరంగ్ దళ్,శంభూనాథ్ యువ సేవక్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 19 గురువారం సాయంత్రం 5 గంటలకు శంభూనాథ్ మఠం వేదనగర్ నుండి ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి శోభాయాత్ర ప్రారంభమవుతుంది.కావున హిందూ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని శోభాయాత్ర ను విజయవంతం చేయగలరు.

## రైతులు ఫార్మర్ ఐడి తప్పనిసరి చేసుకోవాలి



### వ్యవసాయ విస్తరణ అధికారి జ్ఞానేశ్వర్

బాన్సువాడ ఫిబ్రవరి 17 (విజన్ ఆంధ్ర). రైతులు ఫార్మర్ ఐడి తప్పనిసరి చేసుకోవాలని మంగళవారం వ్యవసాయ విస్తీర్ణ అధికారి ఒక ప్రకటన లో తెలిపారు. బాన్సువాడ మండలం కోనాపూర్ రైతు వేదికలో పులిగుండు తండా గ్రామం లో మంగళవారం రైతు నమోదు (ఫార్మర్ రిజిస్ట్రీ) సాగు భూమి వివరాల ను వ్యవసాయ విస్తరణ అధికారి జ్ఞానేశ్వర్ ఆన్లైన్ లో నమోదు చేయడం జరిగింది. ఫార్మర్ రిజిస్ట్ చేసుకోవడం వల్ల కేంద్ర ప్రభుత్వ పథకాలు పీఎం కిసాన్, రైతు భరోసా, భవిష్యత్తు పథకాలు సులభంగా పొందవచ్చుని రైతులకు తెలపడం జరిగింది. ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ మీద కూడా రైతుల కు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోనాపూర్ గ్రామ సర్పంచ్ ఎల్లగోనికి కిష్టవ్వ దిల్, గాంధారి నారాయణ, శ్రీనివాస్, పులిగుండు తండా సర్పంచ్ లకావత్ రామారావు, కారోభారీ సంతోష్, పరుశు రాం, మారుతి మరియు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత

పాపన్నపేట, ఫిబ్రవరి 17 విజన్ ఆంధ్ర: పోడిచన్ పల్లి తాండ గ్రామపంచాయతీ పరిధిలోని లకావత్ సంతోష్ అనారోగ్యం కారణంగా ఆసుపత్రిలో చికిత్స పొందాడు. ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న ఇతనికి ప్రభుత్వం రూ .17.500 మంజూరు చేసింది. ఇట్టి చెక్కును మంగళవారం రోజున కాంగ్రెస్ నాయకులు అతనికి అందజేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోవింద్ నాయక్,నాయకులు పాలత్యా రవి,బిక్య,శ్రీను,లాల్ సింగ్,మనోజ్,మురళి పాల్గొన్నారు.




# పత్రిక ప్రజలకు -- ప్రభుత్వానికి వారధి లాంటిది

**పత్రిక ప్రజలకు -- ప్రభుత్వానికి వారధి లాంటిది విజన్ ఆంధ్ర పత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మన్ సియం.సురేష్, వైస్ చైర్మన్ మాల నరసింహులు**



గద్వాల ఫిబ్రవరి 17 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణ కేంద్రం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో మున్సిపల్ చైర్మన్ సి.యం.సురేష్, వైస్ చైర్మన్ మాల నరసింహులు విజన్ ఆంధ్ర దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్రిక సమాజంలో ఒక శక్తివంతమైన సమాచార మాధ్యమంగా పనిచేస్తుందని, ప్రజల సమస్యలను, ఆశయాలను, అవసరాలను ప్రభుత్వానికి చేరవేయడంలో పత్రిక కీలక పాత్ర పోషిస్తుందని, అలాగే ప్రభుత్వం తీసుకునే విధానాలు, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించి తెలియజేయడంలో కూడా పత్రిక వారధిగా నిలుస్తుంది. గ్రామస్థాయి సమస్యల నుండి రాష్ట్ర, జాతీయ స్థాయి అంశాల వరకు ప్రజల గళాన్ని పత్రిక బలంగా వినిపిస్తుంది. నిర్లక్ష్యానికి గురైన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, ప్రభుత్వ దృష్టిని ఆకర్షించడంలో పత్రిక ప్రభావవంతమైన పాత్రను నిర్వహిస్తుంది. ఇదే విధంగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వెనుక ఉన్న ఉద్దేశ్యాన్ని, వాటి వల్ల కలిగే లాభాలను ప్రజలకు వివరించడం ద్వారా అపోహలను తొలగిస్తుంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగవ స్థంభంగా పత్రిక వ్యవహరించుతూ, ప్రజలు--ప్రభుత్వం మధ్య నమ్మకాన్ని పెంపొందిస్తుంది. నిజాయితీగల వార్తలతో, నిర్మాణాత్మక విమర్శలతో ప్రభుత్వాన్ని జవాబుదారీగా ఉంచుతుంది. అదే సమయంలో ప్రజలను చైతన్యవంతులుగా మార్చి, తమ హక్కులు, బాధ్యతల పట్ల అవగాహన కల్పిస్తుంది. అందువల్ల పత్రిక కేవలం వార్తలు అందించే సాధనం మాత్రమే కాకుండా, ప్రజల స్వరం ప్రభుత్వానికి చేరవేసే వారధిగా, ప్రభుత్వ ఆలోచనలను ప్రజలకు చేరవేసే దూతగా పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజన్ ఆంధ్ర స్టాఫ్ రిపోర్టర్ టి.వీరన్న, జర్నలిస్టులు బి.కె. సురేష్, భాస్కర్, మహేంద్ర, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కాఫెడ్ సంస్థ ఆధ్వర్యంలో మానవహక్కుల అవగాహన సమావేశం

వెంకటాపురం నూగూరు ఫిబ్రవరి 17 (విజన్ ఆంధ్ర): కాఫెడ్ సంస్థ ఆధ్వర్యంలో, మానవహక్కుల కమిటీ సహకారంతో మానవహక్కులపై అవగాహన సమావేశం మంగళవారం కాఫెడ్ సంస్థ ప్రాంగణంలో నిర్వహించారు. సమావేశానికి మానవహక్కుల కమిటీ రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి సభ్యులు నాయకులు పాల్గొన్నారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మానవహక్కుల కమిటీ అధ్యక్షులు మొగుల్ల భద్రయ్య తమ బృందంతో కలిసి పాల్గొన్నారు. జిల్లా కమిటీ సభ్యులు హారీకృష్ణ మండల కమిటీ అధ్యక్షులు జయరాజు, జిల్లా జనరల్ సెక్రటరీ వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఈసీ మెంబర్ ఏడుకొండలు , మంగపేట మండల అధ్యక్షులు వారి బృందం, అలాగే వెంకటాపురం మండల మానవ హక్కుల సంఘం మండల అధ్యక్షులు వారి బృందం ఈ సమావేశంలో హాజరయ్యారు.
కాఫెడ్ సంస్థ డైరెక్టర్ లూర్దు రాజు మాట్లాడుతూ, మానవహక్కులు ప్రతి ఒక్కరికీ సమానంగా వర్తిస్తాయని, అవి ఎక్కడ ఉల్లంఘించబడినా వాటికి వ్యతిరేకంగా చట్టపరంగా పోరాడే హక్కు ప్రతి వ్యక్తికి ఉందని తెలిపారు. ప్రజలు తమ హక్కులపై అవగాహన పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. మానవహక్కుల కమిటీ అధ్యక్షులు మొగుల్ల భద్రయ్య మాట్లాడుతూ, మానవహక్కుల ఉల్లంఘనలు చాలా వరకు కుటుంబ స్థాయిలోనే ప్రారంభమవుతున్నాయని, ప్రతి కుటుంబంలో పరస్పర గౌరవం, సమానత్వం ఉంటే సమాజం కూడా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఎక్కడైనా మానవహక్కులు ఉల్లంఘించబడితే తమ కమిటీ ఎల్లప్పుడూ బాధితుల పక్షాన నిలబడుతుందని తెలిపారు.
ఈ సమావేశానికి సుమారు 350 మంది ప్రజలు హాజరై మానవహక్కులపై అవగాహన పొందారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం ద్వారా ఈ కార్యక్రమం విజయవంతమైంది.
ఈ కార్యక్రమం ద్వారా సమాజంలో మానవహక్కుల పట్ల చైతన్యం పెంపొందించడంలో కాఫెడ్ సంస్థ మరియు మానవహక్కుల కమిటీ కీలక పాత్ర పోషించాయి.

# జేఈఈ మెయిన్స్ లో " రేస్" విద్యార్థుల ప్రభంజనం!

**- 99.56 పర్సంటైల్ తో సత్తా చాటిన రేస్ విద్యార్థులు**

**- జాతీయస్థాయి టాపర్ ను అభినందించిన చైర్మన్ బాణాల వసంత రెడ్డి**




కోదాడ, ఫిబ్రవరి 17 (విజన్ ఆంధ్ర): జేఈఈ మెయిన్స్ ఫలితాలలో కోదాడ రేస్ ఐఐటి మెడికల్ అకాడమీ విద్యార్థులు జాతీయస్థాయిలో వరుసగా అద్భుతమైన ప్రతిభను కనబరిచి,. ఉత్తమ ర్యాంకులు సాధించారు. సోమవారం విడుదలైన జేఈఈ మెయిన్స్ (సెషన్-1) ఫలితాలలో అకాడమీ విద్యార్థులు ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరీలో మెరుగైన స్కోరు సాధించారు. కళాశాలకు చెందిన ముక్కా చరణ్ సాయి గౌడ్ 99.56 పర్సంటేల్ సాధించాడు.ఈ సందర్భంగా చైర్మన్ బాణాల వసంత రెడ్డి జాతీయస్థాయిలో ర్యాంకులు సాధించినందుకు గాను హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులను అభినందించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి ఏడాది మా సంస్థ నుండి గణనీయమైన సంఖ్యలో విద్యార్థులు ఎన్ఐటీ (టీ౦), ట్రిపుల్ ఐటీ (xxx) వంటి ప్రతిష్టాత్మక సంస్థలలో మరియు జేఈఈ అడ్వాన్స్ ప్రవేశాలకు అర్హత సాధిస్తున్నారని తెలిపారు. విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా, ఒత్తిడి లేని వాతావరణంలో కాన్సెప్ట్ ఆధారిత బోధన అందించడం ద్వారా ఈ విజయాలు సాధ్యమవుతున్నాయని పేర్కొన్నారు. విద్యార్థుల కృషిని, అధ్యాపకుల అంకితభావాన్ని అభినందిస్తూ, గ్రామీణ ప్రాంత విద్యార్థులను ఐఐటీ స్థాయికి చేర్చడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో, ప్రిన్సిపాల్ సుధాకర్ రెడ్డి, సాంబశివరావు, సతీష్, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోడిచన్ పల్లి తండాలో ఉచిత వైద్య శిబిరం

పాపన్నపేట, ఫిబ్రవరి 17 విజన్ ఆంధ్ర: పొడ్చన్ పల్లి తాండలో మల్లారెడ్డి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మంగళవారం గ్రామస్తులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. డయాబెటిస్,రక్తపోటు,థైరాయిడ్,దీర్ఘకాల సమస్యలు,మోకాళ్ళనొప్పులు,అస్తమా,డెంగ్యూ,మలేరియా వంటి వ్యాధులకు మల్లారెడ్డి హాస్పిటల్ నందు వైద్యసేవలు అందుబాటులో ఉన్నట్టు ఆసుపత్రి ప్రతినిధులు తెలిపారు. ఈసందర్భంగా గ్రామ సర్పంచ్ బుజ్జి,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోవింద్ నాయక్,నాయకులు..పాలత్య, రవి,బిక్య,శ్రీను,లాల్ సింగ్, మనోజ్,మురళి తదితరులు ఉన్నారు.



# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

## -- పారిశ్రామికవేత కాంగ్రెస్ నాయకులు పులిపలుపుల రాములు గౌడ్



యాదాద్రి ఫిబ్రవరి 17 వలిగొండ (విజన్ ఆంధ్ర) మండలంలోని ఏం తుర్కపల్లి గ్రామానికి చెందిన తోటకూర అయిలయ్య ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు మృతుడిది నిరుపేద కుటుంబం కావడంతో మొగిలిపాక స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఈ విషయాన్ని పారిశ్రామికవేత కాంగ్రెస్ నాయకులు పులిపలుపుల రాములు గౌడ్ దృష్టికి తీసుకువెళ్లారు.స్పందించిన ఆయన మృతుడు అయిలయ్య కుటుంబానికి రూ. 5వేల ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా పంపించారు. ఈ మేరకు మంగళవారం మొగిలిపాక గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తుర్కపల్లి గ్రామంలోని మృతుని ఇంటికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సహాయం మొత్తాన్ని అందజేశారు. కార్యక్రమంలో మొగిలిపాక గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు మొగిలిపాక రాంబాబు ఉపాధ్యక్షులు చెన్నారం మహేష్ ఉక్కుర్తి నవీన్ బజరంగ్ యూత్ సభ్యులు పాల్గొన్నారు

# రెడ్లరేపాకలో ఘనంగా అగ్నిగుండాలు

## - పల్లెల్లో మహో ఉత్సవాల సందడి

యాదాద్రి ఫిబ్రవరి 28 వలిగొండ ( విజన్ ఆంధ్ర) మహాశివరాత్రిని పురస్కరించుకొని మండలంలోని రెడ్లరేపాక గ్రామంలో శుక్రవారం శ్రీ శంకరా భవాని స్వామి ఆలయంలో తెల్లవారుజామున అగ్నిగుండాలు ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వీరముష్టి పూజారులు అందంగా అలంకరించిన ప్రభతో డప్పు చప్పుళ్ళ సన్నాయి వాయిద్యాల మధ్య అగ్నిగుండం ప్రవేశం కన్నుల పండువగా కొనసాగింది ప్రభతో పాటు నూతన వధూవరులైన శివపార్వతుల పూల పల్లకిని ఎత్తుకొని అగ్ని గుండాలపై పరుగులు తీశారు ఈ సందర్భంగా శివనామస్మరణ చేస్తూ భక్తులు అగ్నిగుండం మీదుగా నడిచి తమ భక్తిని చాటుకున్నారు అనంతరం ఆది దంపతులను మహిళల కోలాట ప్రదర్శన నడుమ గ్రామ పురవీధుల్ల గుండా ఊరేగించారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దేశబోయిన బాలస్వామి యాదవ్ ఇందూర్ విద్యాసంస్థల అధినేత రేపాక ప్రదీప్ రెడ్డి కాంగ్రెస్ జిల్లా నాయకులు గుర్రం లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి గొర్ల కాపరుల జిల్లా మాజీ డైరెక్టర్ దేశబోయిన సూర్యనారాయణ యాదవ్ మాజీ ఎంపీటీసీలు నోముల మల్లేష్ యాదవ్ దేశబోయిన మల్లికార్జున్ యాదవ్ గాడిపెల్లి



యాదయ్య మాజీ సర్పంచ్ మాద లావణ్య శంకర్ గౌడ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు జంగం శంకరయ్య బద్దం నరసింహ ఆలయ కమిటీ చైర్మన్ చెవ్వ బిక్షపతి పంతంగి కిష్టయ్య కందుల శ్రీను బాలస్వామి యాదవ్ జానీ సిరికొండ జహంగీర్ దంతూరి ఇస్తారి రఘునాథం జువ్వగాని రాజు పంతంగి శ్రీను బద్దం నరసింహ వివిధ గ్రామాల ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# మల్లార్ లో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు



మల్లార్, ఫిబ్రవరి 17 విజన్ ఆంధ్ర : తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, తెలంగాణ ఉద్యమ నేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను మల్లార్ రావు మండల కేంద్రమైన తాడిచెర్ల లోని హనుమాన్ సెంటర్లో మండలం బీఆర్ఎస్ శ్రేణులు మంగళవారం కేక్ కట్ చేసి స్వీట్లు పంచి కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జీ పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కుంభం రాఘవ రెడ్డి ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు అన్నమనేని మధుసూదన్ రావు, మాజీ ఎంపిటీసీ రావుల కల్పన మొగిలి కెవుడా, దేవరనేని రాజేశ్వర్ రావు, వార్డు సభ్యులు కామ బాపు,శ్యామ్. రాజయ్య. మేనం బాపు గుమ్మడి రవిందర్, గట్టయ్య, సిద్దుల ఓదెలు, మహేష్, నరేష్, రమేష్, శ్రీనివాస్, కిరణ్ కుమార్ మండల నాయకులు కార్యకర్తలు కేసీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

# ఏకత్వానికి ఆదర్శంగా శాంతినగర్ :బద్ధం కృష్ణారెడ్డి

అనంతగిరి, ఫిబ్రవరి 17 (విజన్ ఆంధ్ర): మహాశివరాత్రి సంబరాలలో భాగంగా మండల పరిధిలోని శాంతినగర్ గ్రామంలో సోమవారం శివాలయంలో అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని హిందువులు ,ముస్లిం లు కలిసి ఇరుమతాల వారు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం విశేషం. ఈ కార్యక్రమంలో భాగంగా బద్దం కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఆధ్యాత్మికత భావనకు మతాలు అవసరం లేని విధంగా గ్రామంలో మహాశివరాత్రి సంబరాలు జరుపుకోవడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు ప్రతి ఏడు శివరాత్రి పర్వదినాన గ్రామంలో సంబరాలు నిర్వహించుకుంటున్నామని హిందువులు ముస్లింలు కలిసి అన్నదమ్ముల మాదిరిగా ఐకమత్యంగా పండుగ నిర్వహించుకుంటు ఉంటామని ఆయన అన్నారు. అన్నదాన కార్యక్రమానికి ముస్లిం సోదరులు తమ వంతు సాయంగా విరాళాల రూపంలో సహకరించడం పట్ల ఆయన ఆనంద వ్యక్తం. భిన్నత్వంలో ఏకత్వం అనే మాటకు శాంతినగర్ గ్రామం నిలిచిందన్నారు. అనంతరం గ్రామంలోని ముస్లింలతో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు వారితోపాటు ఆలయ ప్రాంగణంలో పండుగ వాతావరణాన్ని వారు ఆస్వాదించారు ఎన్నో సంవత్సరాలుగా గ్రామంలో భక్తిశ్రద్ధలతో



ఆలయంలో పూజ నిర్వహిస్తున్నామని కోలాట బృందాలతో భజన కార్యక్రమాలు చేపట్టామని ఆయన తెలిపారు. గ్రామంలో మాదిరిగానే ప్రతి ఒక్కరూ హిందూ ముస్లిం అని విభేదం లేకుండా సర్వమత సమ్మేళనంగా ఉన్నటువంటి భారతదేశంలో ఏకధాటిగా మెలగాలని ఆయన కోరుకున్నారు. ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత లభిస్తుందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వాడకుప్పలా ఉమా మల్లయ్య, ఉప సర్పంచ్ గరిడేపల్లి స్వాతి చంద్రయ్య,లకారం సర్పంచ్ ఆళ్ల నవ్య సురేందర్ రెడ్డి, మొగలాయి కోట మాజీ సర్పంచ్ లింగ రాఘవరెడ్డి, రాజమోహన్ రెడ్డి,గాయం నరేందర్ రెడ్డి,బద్దం వెంకటరెడ్డి,రామకోటయ్య, కరిశ దాసు, ఆక్సూర్డ్ టైలర్ పాష,లాల్ సాహెబ్ , ఖాసీం, గ్రామ పెద్దలు,భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్లలో భక్తిశ్రద్ధల మధ్య అన్నప్రసాద వితరణ

## - ప్రారంభించిన కాలే యాదయ్య

## - భక్తులకు సేవ చేయడం దైవ అనుగ్రహం: అత్తెల్లి జగన్నాథ్ రెడ్డి

చేవెళ్ల,ఫిబ్రవరి 17 (విజన్ ఆంధ్ర ): మహాశివరాత్రి వంటి పవిత్ర పర్వదినాల్లో అన్నదానం నిర్వహించడం భక్తి, మానవత విలువలను చాటే మహోన్నత సేవ అని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం చేవెళ్ల మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం పుష్కరిణి ప్రాంగణంలో నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కాలె యాదయ్య ముఖ్య అతిథిగా హాజరై మున్సిపల్ చైర్మన్ దేవర సమతావెంకట్ రెడ్డి, డీసీసీబీ ఉపాధ్యక్షుడు బండారి ఆగిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ రాము గౌడ్, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, మంగలి కళ్యాణి యాదగిరి, ముడవత్ కృష్ణ నాయక్, దావల్గారి గోపాల్ రెడ్డి, ముడిమ్యాల్ పిఏసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి తదితర నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ... భారతీయ సంస్కృతిలో అన్నాన్ని పరబ్రహ్మ స్వరూపంగా భావిస్తారని, ఆకలిని తీర్చే దానం సమాజంలో మానవతను పెంపొందించే గొప్ప సాధనమని పేర్కొన్నారు. భక్తి, సేవాభావం కలిసినప్పుడు సమాజంలో సత్సంకల్పాలు బలపడతాయని, మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించే అన్నదాన కార్యక్రమాలు యజ్ఞసమానమని అభివర్ణించారు. దూర ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు, యాత్రికులకు ఈ ఏర్పాట్లు ఎంతో ఉపశమనాన్ని



కలిగించాయని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సమర్థంగా నిర్వహించిన నిర్వాహకుడు, సామాజిక సేవకుడు అత్తెల్లి జగన్నాథ్ రెడ్డి ని ఎమ్మెల్యే యాదయ్య, ప్రజా ప్రతినిధులు, నేతలు ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం సామాజిక సేవకుడు అత్తెల్లి జగన్నాథ్ రెడ్డి మాట్లాడుతూ... సేవ చేసే అవకాశం దైవ కృప వల్లే లభిస్తుందని, ప్రతి సంవత్సరం మహాశివరాత్రి సందర్భంగా భక్తులకు అన్నప్రసాదం అందించడం ఆనందంగా భావిస్తున్నామని తెలిపారు. భక్తుల సౌకర్యమే ప్రధాన లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, సమాజంలో పరస్పర సహకారం పెంపొందించడమే ఉద్దేశమని చెప్పారు. యువత సేవా కార్యక్రమాల్లో ముందుండాలని ఆయన పిలుపునిచ్చారు. శివనామ స్మరణ మధ్య భక్తులు ప్రసాదాన్ని స్వీకరించగా, నాయకులు, గ్రామస్తులు సామూహికంగా భోజనం చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పలు పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ కార్యక్రమం భక్తి, సేవ, మానవత విలువలను ప్రతిబింబిస్తూ శివరాత్రి వేడుకలకు ప్రత్యేక గుర్తింపుగా నిలిచింది. కార్యక్రమంలో జగన్నాథ్ రెడ్డి కుటుంబ సభ్యులు, భాగ్యమ్మ, భవాని, శ్రీనాథ్ రెడ్డి, మౌనిక, శ్రీమాన్ రెడ్డి, శ్రీనికేత్ రెడ్డి, విహా లతో పాటు సిఐ భూపాల్ శ్రీధర్, స్థానిక నాయకులు అత్తెల్లి అనంతరెడ్డి, టేకులపల్లి శ్రీనివాస్, మహమ్మద్ యాసిన్, మద్దెల జంగయ్య, మహమ్మద్ జాహిద్, గుండన్నగారి వెంకట్ రెడ్డి, కేశపల్లి వెంకట్ రాంరెడ్డి, మున్నూరు శ్రీకాంత్, కొజెంక్కి దుర్గాప్రసాద్, గోంగుపల్లి రాఘవేందర్, తిరుపతిరెడ్డి, రవీందర్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, రమణారెడ్డి, మహేందర్ రెడ్డి, వంశీధర్ రెడ్డి, గుడుపల్లి శ్రీకర్ రెడ్డి, చంటి, వడ్ల హరి, శ్రీకాంత్ రెడ్డి, భాస్కర్, జయంత్, భరత్, శశి, ఫలక్ నామ కార్తీక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రేగోడ్ మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు

అందోల్ /మెదక్ ఫిబ్రవరి 17(విజన్ ఆంధ్ర): రేగోడ్ మండల కేంద్రంలో మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 72 వ జన్మదిన వేడుకలు రేగోడ్ మండల కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల మధ్య ఘనంగా నిరహించచడం జరిగింది. ఈ సందర్భంగా మండల పార్టీ ప్రధాన కార్యదర్శి సుంకే రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమ రథ సారధి, 04 కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన తెలంగాణ జాతిపిత, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు నిండు నూరేళు ఆనందం జీవించాలని కోరుకుంటూ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ మహిళలకు పండ్లు, బ్రేడ్ ప్యాకేట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు వినోద్ కుమార్,పిఏసిఎస్



చైర్మన్ రాజు యాదవ్,మాజీ మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు రవీందర్,సర్పంచ్ లు సురేందర్,మాజీ కోప్షన్ సభ్యులు మోహిజ్ పటేల్,మాజీ ఎంపిటిసి గొల్ల నర్సింలు,మాజీ సర్పంచ్ నర్సింలు,పిఏసిఎస్ డైరెక్టర్ రాములు,మండల సోషల్ మీడియా కన్వీనర్ సంతోష్ రావు,మండల యూత్ ప్రధాన కార్యదర్శి రఘునాథ్,మాజీ ఏఎంసి డైరెక్టర్ భాస్కర్,గ్రామ అధ్యక్షులు రాచోటి సుభాష్, నర్సింగ్ రావు, మారుతీ రావు,బండరి రాములు, సాయిలు, బాలయ్య, శేఖర్, షాదుల్, రమేష్, సీనియర్ నాయకులు రాం రెడ్డి,గొల్ల చంద్రశేఖర్, పండల్ రెడ్డి,బాబా,గొల్ల కృష్ణమూర్తి ,బక్కప్ప, హన్మయ్య, శ్రీశైలం,అంజి రెడ్డి, మాటూరు వీరప్ప, మచ్చుందర్ రావు, నర్సింహా రెడ్డి, హన్మంతు, కిష్టయ్య,వీరన్న,ఈశ్వర్,కిష్టయ్య,నాగయ్య స్వామి,సంజీవులు,పూలెందర్, రాజు రెడ్డి,నాగరాజు,కోట సంగప్ప, పల్లె వెంకన్న యువ నాయకులు ,గురునాథ్ రెడ్డి,డబ్బుల రాజ్ కమల్,సాయి బాబా, వెంకటేశం, భగవంతు,నాగరాజు,రాం దాస్,దిలీప్,రాచోటి నిఖిల్, సల్మాన్, సి హెచ్. రాజు, కడలరాములు, మైపాల్, లాజర్, రాములు, నరేందర్,రమేష్ నాయక్,రమేష్,అంబదాస్,గొల్ల శివ్వన్న, దాన్,నర్సింలు, రఘుపతి,శంకర్,సాయిలు,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



మర్కుక్, ఫిబ్రవరి 17 (విజన్ ఆంధ్ర): సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలంలోని పాములపర్తి గ్రామానికి చెందిన బ్యాగరి బాలమల్లు (45)అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ తిర్మల్ రెడ్డి మంగళవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపి 10000 రూపాయలు ఆర్ధిక సహాయం అందజేశారు. వారితోపాటు మండల అధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్, గ్రామ అధ్యక్షులు క్రాంతి కుమార్, కొండపోచమ్మ డైరెక్టర్ కిషన్, దేగల నర్సింలులక్ష్మణ్, స్వామి, దేగల కనకయ్య, తలారి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ముత్తారం మండలంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

ముత్తారం, ఫిబ్రవరి 19(విజన్ ఆంధ్ర) ముత్తారం మండలంలోని మచ్చుపేట గ్రామంలో కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ఆదేశాల మేరకు మచ్చుపేట చౌరస్తా వద్ద కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. బాణాసంచా కాల్చి ఆనందాన్ని వ్యక్తం చేస్తూ గ్రామ ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ చేసిన దీర్ఘకాల పోరాటం,ఆయన చూపిన దృఢ సంకల్పం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణత్యాగానికైనా వెనుకాడనని ప్రకటించి ప్రజల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపిన మహనీయుడు కేసీఆర్ అని కొనియాడారు. రాష్ట్ర సాధన అనంతరం అమలు చేసిన సంక్షేమ పథకాలు రైతులు,విద్యార్థులు,మహిళలు,పేద ప్రజలకు ఎంతో మేలు చేశాయని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రజలు తిరిగి బిఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలుపుతారని,భవిష్యత్తులో కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ముత్తారం గ్రామ సర్పంచ్



సుధాటి రవీందర్రావు,లక్కారం గ్రామ సర్పంచ్ అత్తే చంద్రమౌళి,మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు నూనె కుమార్,మాజీ సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు అలువోజు రవీందర్,మాదాసి రమేష్,నిమ్మతి రమేష్,వెంకట్ రెడ్డి,మండల బీసీ సెల్ అధ్యక్షులు చల్ల సమ్మయ్య,మాజీ సింగిల్ విండో డైరెక్టర్ గిరి వీరేందర్,మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు,బిఆర్ఎస్ మండల నాయకులు,కార్యకర్తలు,యువజన నాయకులు పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్సెస్సీ ప్రీ--ఫైనల్ పరీక్షలు యథావిధిగా నిర్వహించబడతాయి

## – జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 17, (విజన్ ఆంధ్ర) సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఫిబ్రవరి 18, 2026న ఆదిలాబాద్ జిల్లాలో స్థానిక సెలవు ప్రకటించబడినప్పటికీ, అదే రోజున నిర్వహించాల్సిన ఎస్సెస్సీ ప్రీ--ఫైనల్ పరీక్షలు యథావిధిగా నిర్వహించబడతాయని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో పరీక్షలు వాయిదా వేయబడవని పేర్కొన్నారు. జిల్లాలోని మండల విద్యాధికారులు , హెడ్ మాస్టర్ లు, స్పెషల్ ఆఫీసర్ లు, టి.జి యం.ఎస్. ప్రిన్సిపాళ్లు పరీక్షలు నిర్ణీత టైమ్‌టేబుల్ ప్రకారం ఖచ్చితంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్థానిక సెలవు కారణంగా పరీక్షల నిర్వహణకు అంతరాయం కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని సూచించారు. విద్యార్థులకు పరీక్షలు యథావిధిగా జరుగుతాయని స్పష్టంగా తెలియజేసి, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు సమాచారం అందించాలని తెలిపారు. సంబంధిత కమ్యూనిటీ టీచర్లకు ఆ రోజు విధుల నుంచి మినహాయింపు ఉంటుందని, వారి స్థానంలో హెచ్ఎంలు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# కారేపల్లిలో ఘనంగా జననేత కెసిఆర్ జన్మదిన వేడుకలు

కారేపల్లి,ఫిబ్రవరి 17(విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్ట్ర ప్రదాత,జాతిపిత,బంగారు తెలంగాణ నిర్మాత,ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను కారేపల్లి మండల టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో గల తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర సాధకుడుగా కీర్తి గణించిన మహోన్నత వ్యక్తి కేసీఆర్ అని,ప్రజా రైతు సంక్షేమమే లక్ష్యంగా కేసీఆర్ పాలన కొనసాగిందని,దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రాన్ని నిలిపిన మహోన్నతుడుగా చరిత్ర సృష్టించిన వ్యక్తి కేసీఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ,మాజీ జెడ్పిటిసి లు ఉన్నం వీరేందర్,వాంకుడోత్ జగన్,మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు,మాజీ సొసైటీ వైస్ చైర్మన్,సర్పంచ్ ధరావత్ మంగీలాల్,నాయకులు బానోతు కుమార్,పిల్లి వెంకటేశ్వర్లు,డొంకన రవీందర్,తాత వెంకటేశ్వర్లు,భూనోత్ రాందాస్,సోమందుల నాగరాజు,జిమ్మిలాల్,పెద్ద బోయిన సురేష్,వీర్య నాయక్,హచ్చు నాయక్, నాగేశ్వరరావు,తాత ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కమలాపురం గోదావరిలో మృతదేహం

## - గుర్తించిన జాలర్లు



ములుగు జిల్లా మంగపేట మండలం కమలాపురం ఇంటెక్ వెల్ గోదావరి నదిలో తేలుతున్న మృతదేహాన్ని మంగళవారం ఉదయం చేపల వేటకు వెళ్లిన కొందరు స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు స్థానికులు గ్రామ పంచాయతీ సిబ్బంది సహాయంతో మృతదేహాన్ని బయటకు తీసినట్లు తెలిపారు మృతదేహం రైస్ మిల్ బజారులో నివాసముంటున్న జాన చుక్కమ్మ కుమారుడు జాన రవి గా గుర్తించినట్లు స్థానికులు బంధువులు తెలిపారు.

మృతుడు సోదరుడు జన శేఖర్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసికోనీ దర్యాప్తు చేస్తున్నారు

# మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వార్డు మెంబర్లకు శిక్షణ

మెట్ పల్లి డివిజన్ రిపోర్టర్, ఫిబ్రవరి 17 ( విజన్ ఆంధ్ర ): జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపివో మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని గ్రామపంచాయతీల్లో నూతనంగా ఎన్నికైన 212 వార్డు మెంబర్లకు తెలంగాణ పంచాయితీ రాజ్ చట్టం గురించి శిక్షణ కార్యక్రమం ప్రారంభించినట్లు తెలిపారు. కాగా మొదటి బ్యాచ్ లో 106 వార్డు మెంబర్లకు తేది : 17.02.2026 నుండి 21.02.2026 వరకు, రెండవ బ్యాచ్ లో 106 వార్డు మెంబర్లకు తేది : 23.02.2026 నుండి 27.02.2026 వరకు వార్డు మెంబర్లకు ఈ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది, మండలంలోని గ్రామాల వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

# ఉత్కంఠభరితంగా మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక

**-చైర్మన్ గా కాంగ్రెస్ కౌన్సిలర్ శాహిన్ సుల్తానా**

**-వైస్ చైర్మన్ గా కౌన్సిలర్ డా. కొత్తపల్లి అనిత**





కాగజ్ నగర్ ఫిబ్రవరి 17(విజన్ ఆంధ్ర): కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మున్సిపాలిటీలో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక రసవత్సరంగా కొనసాగింది.అందరు ఉహించుకుంటునట్లుగా నెల రోజుల నిరీక్షణకు కాగజ్ నగర్ మున్సిపాలిటీలో చైర్మన్, వైస్ చైర్మన్ పదవులకి తెరపడింది. కాంగ్రెస్, బీజేపీ పార్టీల లు ఒక్కటవుతాయనుకున్న రాజకీయ వర్గాల చర్చ కాగజ్ నగర్ నిజమైంది. కాంగ్రెస్ నుండి గెలుపొందిన 9 కౌన్సిలర్ లు, బీజేపీ నుండి 5 బి ఆర్ ఎస్ నుండి 11 మంది స్వతంత్రులు 4 ఎం ఐ ఎం ఒకరు మొత్తం 30 మంది ఉండగా మున్సిపాలిటీ చైర్మన్ పదవి కొరకు కాంగ్రెస్ కు 9 సభ్యులతో పాటు బీజేపీ 3, ఇద్దరు స్వతంత్రులతో పాటు ఎక్స్ అఫీషియో సభ్యులు ఇద్దరు కాంగ్రెస్ కు మద్దతు తెలిపారు.మొత్తం 16 మంది సభ్యులు మద్దతు తెలుపడం తో ఒక ఓటు అదిక్యంతో కాంగ్రెస్ పార్టీ కి చెందిన షాహిన్ సుల్తానా చైర్మెన్ కైవసం చేసుకున్నారు. అనంతరం జరిగిన వైస్ చైర్మన్ పదవి ఎన్నిక ఉత్కంఠ భరింతంగా సాగింది.కాంగ్రెస్ బీజేపీ అనుకున్నట్లు గా వైస్ చైర్మన్ పదవి గజ్జెల లావణ్య కు ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు మద్దతు తెలిపారు.. కానీ కొన్ని నిమిషాల వ్యవది లో అక్కడి వాతావరణం మారిపోయింది.వైస్ చైర్మన్ ఎన్నిక సమయం లో బి ఆర్ ఎస్ కి మద్దతు తెలుపుతూ డా. కొత్తపల్లి అనిత రెబల్ అభ్యర్థి గా బి ఆర్ ఎస్ మద్దతుగా దారులతో వైస్ చైర్మన్ గా పోటీ లో ఉన్నారు.బి ఆర్ ఎస్ వైపు 15 కాంగ్రెస్, బీజేపీ వైపు 15 కావడం తో ఇద్దరికీ సమాన ఓట్లు రాగ లక్కీ రూపం లో చైర్మన్ ఎన్నిక నిర్వహించగా డా. కొత్తపల్లి అనిత వైస్ చైర్మన్ గా ఎన్నికయ్యారు. అనంతరం అనిత మాట్లాడుతూ పాల్వాయి హరీష్ బాబు వైస్ చైర్మన్ పదవి ఇస్తాను అని మమ్మల్ని మోసం చేసాడని అందుకే కోనేరు కోనప్ప తో కలిసి వైస్ చైర్మన్ పదవి కి రెబల్ అభ్యర్థి గా పోటీ చేశామని అని అన్నారు.అనంతరం ఎమ్మెల్సీ దండే విఠల్ మాట్లాడుతూ నూతనంగా గెలిచినా మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మెన్, కౌన్సిలర్ లకు అభినందనలు తెలిపారు.

# ఏకత్వానికి ఆదర్శంగా శాంతినగర్



అనంతగిరి, ఫిబ్రవరి 17 (విజన్ ఆంధ్ర): మహాశివరాత్రి సంబరాలలో భాగంగా మండల పరిధిలోని శాంతినగర్ గ్రామంలో సోమవారం శివాలయంలో అన్న దాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని హిందువులు ,ముస్లిం లు కలిసి ఇరుమతాల వారు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం విశేషం. ఈ కార్యక్రమంలో భాగంగా బద్ధం కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఆధ్యాత్మికత భావనకు మతాలు అవసరం లేని విధంగా గ్రామంలో మహాశివరాత్రి సంబరాలు జరుపుకోవడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు ప్రతి ఏడు శివరాత్రి పర్వదినాన గ్రామంలో సంబరాలు నిర్వహించుకుంటున్నామని హిందువులు ముస్లింలు కలిసి అన్నదమ్ముల మాదిరిగా ఐకమత్యంగా పండుగ నిర్వహించుకుంటు ఉంటామని ఆయన అన్నారు. అన్నదాన కార్యక్రమానికి ముస్లిం సోదరులు తమ వంతు సాయంగా విరాళాల రూపంలో సహకరించడం పట్ల ఆయన ఆనంద వ్యక్తం. భిన్నత్వంలో ఏకత్వం అనే మాటకు శాంతినగర్ గ్రామం నిలిచిందన్నారు. అనంతరం గ్రామంలోని ముస్లింలతో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు వారితోపాటు ఆలయ ప్రాంగణంలో పండుగ వాతావరణాన్ని వారు ఆస్వాదించారు ఎన్నో సంవత్సరాలుగా గ్రామంలో భక్తిశ్రద్ధలతో ఆలయంలో పూజ నిర్వహిస్తున్నామని కోలాట బృందాలతో భజన కార్యక్రమాలు చేపట్టామని ఆయన తెలిపారు. గ్రామంలో మాదిరిగానే ప్రతి ఒక్కరూ హిందూ ముస్లిం అని విభేదం లేకుండా సర్వమత సమ్మేళనంగా ఉన్నటువంటి భారతదేశంలో ఏకధాటిగా మెలగాలని ఆయన కోరుకున్నారు. ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత లభిస్తుందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వాడకుప్పలా ఉమా మల్లయ్య, ఉప సర్పంచ్ గరిడేపల్లి స్వాతి చంద్రయ్య,లకారం సర్పంచ్ ఆళ్ళ నవ్య సురేందర్ రెడ్డి, మొగలాయి కోట మాజీ సర్పంచ్ లింగ రాఘవరెడ్డి, రాజమోహన్ రెడ్డి,గాయం నరేందర్ రెడ్డి,బద్దం వెంకటరెడ్డి,రామకోటయ్య, కరిశ దాసు, ఆక్స్ఫర్డ్ టైలర్ పాష,లాల్ సాహెబ్ , ఖాసీం, గ్రామ పెద్దలు,భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ మున్సిపల్ పీఠం కాంగ్రెస్ కైవసం




**- చైర్‌పర్సన్‌గా ఎర్నేని కుసుమ..వైస్ చైర్మన్‌గా దేవరపల్లి మల్లీశ్వరి.**

**- ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పర్యవేక్షణలో ఏకగ్రీవ ఎన్నిక.**

కోదాడ, ఫిబ్రవరి17 (విజన్ ఆంధ్ర): ?కోదాడ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల పర్వం సోమవారం లాంఛనంగా ముగిసింది. అంచనాల ప్రకారమే కోదాడ పురపాలక పీఠాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. హైదరాబాద్ శిబిరం నుంచి కౌన్సిలర్లతో కలిసి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి స్వయంగా బస్సులో మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నారు. 35 మంది కౌన్సిలర్లు ఉన్న మున్సిపాలిటీలో చైర్‌పర్సన్ పదవికి ఎర్నేని కుసుమ పేరును కందుల కోటేశ్వరరావు ప్రతిపాదించగా, షఫీ బలపరిచారు. వైస్ చైర్మన్ పదవికి దేవరపల్లి మల్లీశ్వరి పేరును కొల్లా కోటిరెడ్డి ప్రతిపాదించగా, షాబుద్దీన్ బలపరిచారు. ఇతర అభ్యర్థులు ఎవరూ పోటీలో లేకపోవడంతో వీరి ఎన్నిక ఏకగ్రీవమైనట్లు ఆర్డీవో సూర్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ రమాదేవిలు ప్రకటించి, ప్రమాణ స్వీకారం చేయించారు. పట్టణ అభివృద్ధికి పాలకవర్గం సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు.డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి పట్టణ సీఐ శివశంకర్ ఆధ్వర్యంలో పోలీసుల బందోబస్తు మధ్య ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా సాగింది. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల నాయకత్వంలో కోదాడను ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుతాం అని నూతన చైర్‌పర్సన్ ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్లకు అధికారులు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. అనంతరం నాయకులు కార్యకర్తలకు మిఠాయిలు పంపిణీ చేసుకొని బాణాసంచా కాల్చి సంబరాలు ఘనంగా నిర్వహించారు.

# చికిత్స నిమిత్తం 2 లక్షల 50 వేల ఎల్ఓసి అందజేత

**- మంత్రి శ్రీధర్ బాబు కు బాదిత కుటుంబ సభ్యుల కృతజ్ఞతలు**

మల్హార్, ఫిబ్రవరి 17 విజన్ ఆంధ్ర : మంథని నియోజకవర్గం లోని మల్హార్ రావు మండలం రుద్రారం గ్రామానికి చెందిన తాళం విమల అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చికిత్స ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం కోసం తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు తెలపడంతో వెంటనే స్పందించి సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ 2,50,000 ఎల్ఓసి మంజూరు చేసి ఇప్పించారు. మంజూరైన ఎల్ఓసిని మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు వ్యక్తిగత సహాయకులు బాదిత కుటుంబానికి మంగళవారం హైదరాబాద్ క్యాంపు కార్యాలయంలో అందజేశారు. చికిత్స కోసం 2,50,000 వేల ఎల్ఓసి మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబు కు బాదిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# కేసీఆర్ జన్మదిన సందర్భంగా

**-గ్రూప్స్ ప్రిపేర్ అయ్యే నిరుద్యోగులకు మెటీరియల్ పంపిణీ చేసిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎన్.వెంకట్రాముడు, కుర్వ పల్లయ్య**

గద్వాల ఫిబ్రవరి 17(విజన్ ఆంధ్ర): జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన సందర్భంగా జిల్లా గ్రంథాలయంలో గ్రూప్స్ ప్రిపేర్ అయ్యే నిరుద్యోగులకు మెటీరియల్ ను బీఆర్ఎస్వి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు,బిఅర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య హాజరై పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్షణమే ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్ నిరుద్యోగులకు ఉద్యోగాలు భర్తీ చేయాలని, జాబ్ క్యాలెండర్ను విడుదల చేయాలని, అదేవిధంగా ఈ రాష్ట్రంలో ఉన్న ప్రైవేటు కాలేజీలో చదువుతున్న విద్యార్థులకు తక్షణమే ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో నాగర్ దొడ్డి కిరణ్, కొమ్ము రంగస్వామి, మల్దకల్, నరసింహ, కిరణ్, కృష్ణ నిరుద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# పుచ్చకాయ సాగులో మెలకువలు, సాగు పద్ధతులపై రైతులకు అవగాహన

మెట్ పల్లి డివిజన్ రిపోర్టర్, ఫిబ్రవరి 17 ( విజన్ ఆంధ్ర ) : జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలంలోని చౌలమద్ది రైతువేదికలో మంగళవారం రైతులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పుచ్చకాయ సాగులో మెలకువలు మరియు సాగు పద్ధతులపైన శాస్త్రవేత్తలతో అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఇఫ్కో ఆధ్వర్యంలో జిల్లా వ్యవసాయ అధికారి వి.భాస్కర్ మాట్లాడుతూ నానో యూరియా, నానో డిఏపి వాడకం పై రైతులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. అధిక యూరియా వాడకం వల్ల భూసారం క్షీణించి, పంట దిగుబడి తగ్గే అవకాశం ఉందన్నారు. అందువల్ల అధిక యూరియా వాడకం తగ్గించి, నానో యూరియా వైపు రైతులు మొగ్గు చూపాలని జిల్లా వ్యవసాయ అధికారి వి.భాస్కర్ సూచించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు డి. రమేష్, మండల వ్యవసాయ అధికారి దీపిక, ఏఈఓ నరేష్, శ్రీధర్ ఇఫ్కో మేనేజర్ జగిత్యాల, చౌలమద్ది గ్రామ సర్పంచ్ కనుక భారతి, ఉపసర్పంచ్ రాజేశ్వర్ రెడ్డి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



## మండలంలో కెసిఆర్ పుట్టినరోజు వేడుకలు

### ఇప్పటికీ ఎప్పటికీ తెలంగాణ గుండెలో నీ స్థానం పదిలం



మంగపేట ఫిబ్రవరి 17; (విజన్ ఆంధ్ర) : మంగపేట మండలంలో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కుడుముల లక్ష్మీనారాయణ అధ్యర్యంలో మండల కేంద్రంలోని కస్తూరిబా వృద్ధుల ఆశ్రమంలో మధ్య కేక్ కట్ చేసి తెలంగాణ ప్రజలకు కెసిఅర్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో సొసైటీ మాజీ చైర్మన్ తోట రమేష్ పూజారి శ్రీనివాస్ ఎగ్గడి అర్జున్ నిమ్మగడ్డ శ్రీనివాస్ చల్లగురుగుల తిరుపతి పబ్బోజు సత్యనారాయణ చారి బుట్టో మీడియా ఇంచార్జి గుడివాడ శ్రీహరి మూగల రమేష్ పాల్గొన్నారు.

## ఎస్ బి వి ఆర్ డిగ్రీ కళాశాలనందు

# జాబ్ మేల

బద్వేలు, ఫిబ్రవరి 17 (విజన్ ఆంధ్ర) బద్వేలు పట్టణంలోని స్థానిక బిజీవేముల వీరారెడ్డి డిగ్రీ కళాశాల నందు ఫిబ్రవరి నెల 20వ తేదీన ఆంధ్ర ప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డా,, కె వెంకటసుబ్బారెడ్డి, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి అధికారి సి. విజయ్ వినీల్ కుమార్, ప్లేస్మెంట్ అధికారి పి. శ్రీనివాసరెడ్డి, ఇ ఏస్ సి కోఆర్డినేటర్ మహాలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర నైపుణ్య భివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే జాబ్ మేళాలో వివిధ కంపెనీలైన జోయా లూకాస్, డోనో బిపిఓ ఉ ఐటీ సొల్యూషన్స్, భారత్ బయోటెక్, స్నిడర్ ఎలక్ట్రిక్, క్యూస్ కార్ప్, ఏఐఎల్ డిక్సన్, ఎల్ఐసి, గ్రీన్ టెక్ చాతుర్య, పాక్స్ కాన్, జిఎం మ్యాన్ వర్క్ సొల్యూషన్స్, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్, అద్వడిసి ఛానల్ ప్లే వంటి 13 కంపెనీలు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాయని పేర్కొన్నారు వీరికి విద్యార్హత పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ, ఆ పైన చదువుకున్న వారు తమ బయోడేటా తో పాటు సర్టిఫికెట్లను కూడా వెంట తీసుకొని జాబ్ మేళాకు హాజరుకావాలని ఆయన తెలిపారు బద్వేలు పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి నిరుద్యోగ యువతి యువకులు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు మరిన్ని వివరాల కోసం ఈ క్రింది నెంబర్లను 7893574673,9704940639 నెంబర్లను సంప్రదించాలని కోరారు

# శభాష్ యాదన్న.. సీఎం రేవంత్ రెడ్డి ప్రశంసలు

- చేవెళ్లలో కాంగ్రెస్ విజయంపై సీఎం అభినందనలు
- మూడు మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రభుత్వ పూర్తి సహకారం
- ఎమ్మెల్యే కాలే యాదయ్య నాయకత్వానికి గుర్తింపు

చేవెళ్ల,ఫిబ్రవరి 17 (విజన్ ఆంధ్ర): చేవెళ్ల ప్రాంతంలో పార్టీ బలోపేతానికి ఎమ్మెల్యే యాదయ్య చేసిన కృషి అభినందనీయమని, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో అండగా ఉంటుందని అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని చేవెళ్ల, శంకర్‌పల్లి, మొయినాబాద్ మునిసిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు చైర్‌పర్సన్‌లుగా ఎన్నిక కావడం పట్ల మంగళవారం సీఎం ప్రత్యేకంగా స్పందిస్తూ ఎమ్మెల్యే కాలే యాదయ్యను అభినందించినట్లు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీకి ప్రజలు ఇచ్చిన మద్దతు అభివృద్ధిపై నమ్మకానికి నిదర్శనమని సీఎం పేర్కొన్నారని ఎమ్మెల్యే యాదయ్య వెల్లడించారు. మూడు మునిసిపాలిటీలలో మౌలిక వసతుల అభివృద్ధి, పట్టణ సౌకర్యాల విస్తరణ, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకారం అందిస్తుందని సీఎం హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పట్టణాల సమగ్ర అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు సాగుతామని, ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి ఇంటికి చేరేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే యాదయ్య పేర్కొన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పనిచేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ విజయంతో చేవెళ్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడిందని స్థానిక నాయకులు, కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# క్షణాల్లో బాధితుల వద్దకు వాహన వైద్య సేవలు

హుజురాబాద్ కు, జిల్లా కేంద్రానికి చేర్చి ప్రజల గుండెల్లో నిలుస్తున్న మండల 108 వాహన సిబ్బంది సేవలను జిల్లా మేనేజర్ సయ్యద్ ఇమ్రాన్ కొనియాడారు. మంగళవారం కరీంనగర్ జిల్లా, మానకొండూర్ నియోజకవర్గం, శంకరపట్నం మండల కేంద్రంలో 108 వాహన వైద్య సేవలను ఆకస్మికంగా వాహనాన్ని తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా మేనేజర్ ఇమ్రాన్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు, ప్రజలు వివిధ ఘటనలతో గాయపడిన అనారోగ్యానికి గురైన ప్రభుత్వము ప్రజల ఆరోగ్య రక్షణ కోసం 108 వాహన వైద్య సేవలను ప్రజలకు అందిస్తుందని, ఎలాంటి ప్రమాదాలతో ఇతర కారణాలతో మండల ప్రజలు గాయపడిన అనారోగ్యానికి గురైన 108 వాహన సేవలకు సెల్ ఫోన్ ద్వారా సమాచారం అందిస్తే క్షణాల్లో ఘటన స్థలానికి బాధితుల వద్దకు చేరుకొని 108 వాహన వైద్య సిబ్బంది ఈఎంటి ప్రథమ చికిత్సలు అందించి, మెరుగైన వైద్యం కోసం హుజురాబాద్, కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించడం జరుగుతుందని, మండల ప్రజలు 108 వాహన వైద్య సేవలను వినియోగించుకొని సిబ్బందికి అండగా నిలవాలని కోరారు. శంకరపట్నం మండలం 108 వాహన సిబ్బంది సేవలు ప్రజల గుండెల్లో నిలిచిపోతున్నాయని సోదర భావంతో అన్నదమ్ముల వలె బాధితులకు 108 వాహన వైద్య సేవలు, అందించి ఎంతో మందికి బాధితులకు బాధిత కుటుంబాలకు అండగా నిలిచినట్లు తన ఆకస్మిక తనిఖీలు వెల్లడైందని, శంకరపట్నం మండలం 108 వాహన వైద్య సేవలు బెస్టా ఉన్నట్లు తన తనిఖీల్లో వెల్లడి కాగా సిబ్బందిని అభినందించినట్లు జిల్లా మేనేజర్ ఇమ్రాన్ వెల్లడించారు . ఈ కార్యక్రమంలో 108 వాహన ఈఎంటి గూడూరి సతీష్ రెడ్డి, పైలట్ ఖా జా ఖలీల్ ఉల్లా, తదితరులు ఉన్నారు.

# ఎర్రవల్లిలో కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన శంభీపూర్ కృష్ణ

### తెలంగాణ ప్రజానాయకుడిని మర్యాదపూర్వకంగా కలిసిన కుత్బుల్లాపూర్ నాయకుడు

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 17: (విజన్ ఆంధ్ర);తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, భారత రాష్ట్ర సమితి అధినేత కెసిఆర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన భారత రాష్ట్ర సమితి నాయకుడు శంభీపూర్ కృష్ణ గజ్వేల్ సమీపంలోని ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం సమర్పించి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ సాధనలో అహర్నిశలు కృషి చేసిన ప్రజానాయకుడిగా కేసీఆర్ పాత్రను శంభీపూర్ కృష్ణ కొనియాడారు. రాష్ట్ర అభివృద్ధి, రైతు సంక్షేమం, గ్రామీణ పురోగతి, సామాజిక సంక్షేమ కార్యక్రమాల అమలులో ఆయన చూపిన దూరదృష్టి చిరస్మరణీయమని పేర్కొన్నారు. తెలంగాణ గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహానేతగా ఆయన నిలిచారని అభిప్రాయపడ్డారు.



ఈ భేటీ సందర్భంగా రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, పార్టీ భవిష్యత్ కార్యాచరణపై సంక్షిప్తంగా చర్చ జరిగినట్లు సమాచారం. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేసి ప్రజలకు చేరువయ్యే విధంగా కృషి చేస్తామని శంభీపూర్ కృష్ణ స్పష్టం చేశారు. నాయకుడిని ప్రత్యక్షంగా కలిసి ఆశీస్సులు పొందడం తనకు గౌరవకారణమని, ఆయన మార్గదర్శకత్వంలో ప్రజాసేవా కార్యక్రమాలను విస్తృత స్థాయిలో కొనసాగిస్తామని తెలిపారు.

# జిల్లాలోని గనుల నిర్వహణపై దృష్టి సారించాలి

## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

కడప, ఫిబ్రవరి 17 (విజన్ ఆంధ్ర) జిల్లా ఆర్థిక అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న గనుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మైనింగ్ అధికారులను ఆదేశించారు.

మంగళవారం సాయంత్రం రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్రంలోని వివిధ రకాల ఖనిజ వనరుల లభ్యత, గనుల నిర్వహణ సంబందిత అంశాలపై.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ సంబందిత కార్యదర్శులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్టేట్ లెవెల్ కో ఆర్డినేషన్ కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తోపాటు జిల్లా అటవీ శాఖ అధికారి వినీత్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్. ప్రస్తుతం జిల్లాలో నిర్వహణలో ఉన్న ప్రధాన ఖనిజ




నిక్షేపాలు, గనుల స్థితి గురించి రాష్ట్ర [illegible] వివరించారు. వీసీ ముగిసిన అనంతరం సంబందిత అధికారులతో జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతోమాట్లాడుతూ.రాష్ట్ర ముఖ్య కార్యదర్శి సూచనల మేరకు జిల్లాలో జిల్లాలో ఖనిజ వనరులు, మైన్స్ నిర్వహణ బ్లాకుల్లో జరిగిన, జరుగుతున్న అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు.జిల్లాలో అపారమైన ఖనిజ నిక్షేపాలు ఉన్నాయని, వాటిని జిల్లా ఆర్థిక వనరుగాసద్వినియోగం చేసుకోవడంలో ప్రత్యేక దృష్టి సారించాల్సిన బాధ్యత మైనింగ్ అధికారులపై ఉందన్నారు.జిల్లాలోని ప్రధాన ఖనిజ వనరు అయిన.. యురేనియం బ్లాక్స్ లోని తుమ్మలపల్లె (1 ఉ 2), కనంపల్లి లతో పాటు ఇనుప ఖనిజం బ్లాక్ లోని మిన్నయ్యగారిపల్లె (జూ) మైన్స్ కు సంబంధించి విస్తరణలో భాగంగా రెవెన్యూ మరియు అటవీ భూముల రికార్డుల మధ్య వ్యత్యాసం గురించి మాట్లాడుతూ. రెవెన్యూ, అటవీ భూమి రికార్డుల ప్రకారం మైన్స్ కేటాయింపు స్థలాలు యొక్క విస్తీర్ణం చట్టబద్ధంగా కొనసాగేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ విషయంలో రెవెన్యూ, అటవీ శాఖల సమన్వయం, సహకారంతో ఆవశ్యకమైన భూ రికార్డు ధ్రువపత్రాల జారీకి చర్యలు చేపట్టాల్సి ఉందన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తమదృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో మైన్స్ డిడి సుబ్రమణ్యం, మైన్స్ విజిలెన్స్ ఇన్స్పెక్టర్ కృష్ణ మూర్తి, పరిశ్రమల శాఖ జీఎం చాంద్ బాషా, రాయల్టీ ఇన్స్పెక్టర్లు ఫారెస్ట్, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



- గ్రామ శాఖ అధ్యక్షులు మీసాల లింగయ్య ఆధ్వర్యంలో

పెన్ పహాడ్, ఫిబ్రవరి 17(విజన్ ఆంధ్ర): మండల పరిధిలోని అన్నారం బ్రిడ్జి గ్రామంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మీసాల లింగయ్య ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సాధకుడు, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) జన్మదిన వేడుకలను ప్రజలు, పార్టీ శ్రేణులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షులు మీసాల లింగయ్య మాట్లాడుతూ స్వరాష్ట్ర కాంక్షను నెరవేర్చడంలో ఆయన చూపిన అకుంఠిత దీక్ష, అద్వితీయ నాయకత్వం రాష్ట్ర రాజకీయ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గవని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, ముఖ్యంగా రైతు బాంధవుడిగా కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలు సామాన్యుల జీవితాల్లో వెలుగులు నింపాయని పేర్కొన్నారు. మౌలిక సదుపాయాల కల్పనలో తెలంగాణను దేశంలోనే మేటిగా నిలిపిన ఘనత ఆయనకే దక్కుతుందని హర్షం వ్యక్తం చేశారు. కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ఆయన మార్గదర్శకత్వంలో రాష్ట్రం మరింత ప్రగతి పథంలో పయనించాలని ఆకాంక్షిస్తూ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో లచ్చయ్య, వార్డ్ మెంబెర్ యాకోబ్, గోపి, భవాని, కీర్తి, స్వరూప, శివ, గౌతమ్, పృథ్వి, విజయ్, రాంబాబు, రాములు, ప్రశాంత్, వెంకన్న, గౌరయా పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కారు అద్దాలు పగలగొట్టి 8 లక్షల ఎత్తుకెళ్లిన దుండగులు




- రిలయన్స్ స్మార్ట్ బజార్ వద్ద పార్కు చేసిన స్థలంలో జరిగిన సంఘటన......

బాన్సువాడ ఫిబ్రవరి 17 (విజన్ ఆంధ్ర). కారు అద్దాలు పగలగొట్టి ఎన్ని లక్షలు ఎత్తుకెళ్లిన సంఘటన మంగళవారం బాన్సువాడ పట్టణం లో చోటు చేసుకుంది. కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలోని తాడ్కోల్ రోడ్డులో పార్కింగ్ చేసిన కారు అద్దాలు పగులగొట్టి.. అందులోని రూ. 8 లక్షలు గుర్తు తెలియని దుండగులు ఎత్తుకెళ్లారు. ఈ ఘటన మంగళవారం సాయంత్రం. చోటుచేసుకుంది. బిచ్కుంద మండలం హస్గుల్ గ్రామానికి చెందిన మాధవరావు షాపింగ్ నిమిత్తం తన కారును రిలయన్స్ మార్ట్ వద్ద పార్క్ చేశారు. షాపింగ్ పూర్తి చేసుకొని తిరిగి వచ్చేసరికి కారు అద్దాలు పగులగొట్టి ఉండడం గమనించారు. కారులో ఉన్న బ్యాగులో పెట్టిన రూ. 8 లక్షలు కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు.

# పదవ తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి.!



తెలకపల్లి, ఫిబ్రవరి 17 (విజన్ ఆంధ్ర)ప్రభుత్వ పాఠశాలల పదవ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల్లో 100% ఉత్తీర్ణత సాధించాలని డీఈఓ రమేష్ కుమార్ అవగాహన చేశారు మండలంలోని రాకొండ కస్తూర్బా పాఠశాలను మంగళవారం డీఈఓ తనిఖీ చేశారు విద్యార్థుల సామర్థ్యాలు పరిశీలించారు, పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు అనంతరం గౌరెడ్డిపల్లి,సిపిఎస్ పాఠశాలను సందర్శించారు ఎంఈఓ బషీర్ అహ్మద్, ప్రిన్సిపల్,హాసీనా, హెచ్ఎం భోగరాజు చంద్రశేఖర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వివాదాస్పదమైన ప్రభుత్వస్థలాన్ని పరిష్కరించిన తాసిల్దార్

నడిగూడెం, ఫిబ్రవరి 17 (విజన్ ఆంధ్ర): మండల కేంద్రంలో నిర్మించనున్న ప్లాస్టిక్ వేస్టేజ్ మేనేజ్మెంట్ గోడౌన్ నిర్మాణానికి ఎంపిక చేసిన స్థలము గత కొన్ని నెలలుగా విభాగస్పదంగా మారింది. వివాదాస్పదమైన స్థలాన్ని మంగళవారం రోజు స్థానిక తాసిల్దార్ రామకృష్ణారెడ్డి సందర్శించి పరిష్కరించారు.రైతులు ఆక్రమించుకొని సేద్యం చేస్తున్న భూమి ప్రభుత్వ భూమని రైతులతో చర్చించి20 గుంటల భూమిని గోడౌన్ నిర్మించేందుకు స్వాధీనం చేసుకున్నారు. పంచాయతీరాజ్ డివిజనల్ ఇంజనీర్ హర్ష ఈ సందర్భంగా మాట్లాడుతూనిర్మాణ పనులను వెంటనే చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.వారి వెంట ఎంపీఓ విజయలక్ష్మి,ఆర్ఐ లు గోపాలరావు,మల్సూర్, పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి,జిపిఓ కోటయ్య,రెవెన్యూ అధికారులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ జన్మదిన సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు

కోదాడ, (నడిగూడెం) ఫిబ్రవరి 17 (విజన్ ఆంధ్ర): మండల పరిధిలోని వల్లాపురం రెవెన్యూ పరిధిలో గల శ్రీ బాల కోటేశ్వర స్వామి ఆలయంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రివర్యులు తెలంగాణ రాష్ట్ర సాధకులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు 72వ జన్మదిన సందర్భంగా ఆలయంలో స్వామివారికి అర్చకులచే ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ వట్టికూటి చంద్రయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి హీరో కెసిఆర్ అని కెసిఆర్ పట్టుదల వల్లనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని కేసీఆర్ తోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ప్రతి కుటుంబానికి న్యాయం జరుగుతుంది అన్నారు. రాబోవు రోజుల్లో బిఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని మరల ముఖ్యమంత్రిగా కేసీఆర్ రే ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు నూకపంగు ఈదయ్య, సొసైటీ మాజీ డైరెక్టర్ వట్టికూటి వెంకన్న తీగూరు సంజీవరెడ్డి షేక్ జానీమియా వీరబాబు చంద్రన్న గౌడ్ వెంకటరాములు సయ్యద్ హుస్సేన్ వీరబాబు వెంకటేశ్వర్లు పిచ్చిరెడ్డి సైదులు వెంకటేష్ సత్యనారాయణ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# షాబాద్‌లో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

- పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసిన మాజీ జడ్పీటీసీ పట్నం అవినాష్ రెడ్డి

షాబాద్,ఫిబ్రవరి17(విజన్ ఆంధ్ర): బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలను షాబాద్ మండల కేంద్రంలో మాజీ జడ్పీటీసీ పట్నం అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.మంగళవారం షాబాద్ మండల కేంద్రంలోని రెడ్డి ఆయన నివాసంలో పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వచ్చే ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికలలో పార్టీ నేతలు అందరూ కష్టపడి బి ఆర్ ఎస్ పార్టీని అధికారంలోకి తేవాలని సూచించారు.అలాగే ఎమ్మెల్యే ఎన్నికల్లో కూడా గెలిచి రాష్ట్రం లో పార్టీ అధికారంలోకి తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నక్క శ్రీనివాస్ గౌడ్, కుర్వగూడ సర్పంచ్ మల్లికార్జున్,పార్టీ ఇతర సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నస్పూర్ లో కెసిఆర్ జన్మదిన వేడుకలు

నస్పూర్, ఫిబ్రవరి 17 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ ఉద్యమ రథసారథి, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 72 వ జన్మదినం సందర్భంగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షులు బండి రమేష్ ఆధ్వర్యంలో నస్పూర్ లోని యూనియన్ ఆఫీస్ లో మంగళవారం ఘనంగా జరుపుకొని, కేక్ కట్ చేయడం జరిగింది... ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, రాష్ట్ర యువ నాయకులు నడిపెల్లి విజిత్ రావు హాజరై మాట్లాడుతూ... మలిదశ తెలంగాణ ఉద్యమాన్ని 2001వ సంవత్సరం నుండి ముందుండి నాయకత్వంశ్ వహించి ఎన్నో ఒడిదుడుగులు ఎదుర్కొని అనేక పోరాటాలు ఉద్యమ కార్యచరణను రూపొందించి ప్రత్యక్షంగా పోరాటాలలో పాల్గొని అన్ని రాజకీయ పార్టీలను ఢిల్లీ పెద్దలను ఒప్పించి, ఒకానొక దశలో ఆమరణ నిరాహార దీక్షకు పూనుకొని తన చావును సైతం లెక్కచేయకుండా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర స్వప్నికుడు, తెలంగాణ జాతిపిత కెసిఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ... కెసిఆర్ ఆయురారోగ్యాలతో ఎల్లప్పుడూ ఉండాలని, వారి సేవలు తెలంగాణ రాష్ట్రానికి భవిష్యత్తులో పూర్తిగా అవసరమని కోరారు. అనంతరం



మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో నూతనంగా ఎన్నికైనటువంటి కార్పొరేటర్లు పెట్టం స్వరూప లక్ష్మణ్, గుమ్మడి శ్రీనివాసులను తెలంగాణ బుగ్గ గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపాధ్యక్షులు పెట్టెం లక్ష్మణ్, కేంద్ర చీఫ్ ఆర్గనైజ్ సెక్రెటరీ పొగాకు రమేష్, ఏరియా సెక్రటరీలు సాదుల భాస్కర్, ఉత్తేజ్ రెడ్డి, తిరుపతి రెడ్డి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అక్కురి సుబ్బయ్య, కార్యదర్శి మెరుగు పవన్, వంగ తిరుపతి, సంపత్, ఏలువల రాజేష్ ఫిట్ సెక్రటరీలు తీగల వెంకటరెడ్డి, రాజు నాయక్, పాదం శ్రీనివాస్, సముద్రాల అన్వేష్,నరేష్, గురుమూర్తి, సల్మాన్, రత్నాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిరిపుర పాఠశాలలను సందర్శించిన (ఓసాట్.OSAT)

నర్సాపూర్ 17ఫిబ్రవరి (విజన్ఆంధ్ర)నియోజకవర్గం లోని హత్నూర మండల్ సిరిపుర మంగళవారం నాడు వన్ స్కూల్ ఎట్ట టైం బృందం గతంలో సిరిపుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదనపు గదులు నిర్మించిన సంస్థ ముత్తంగి జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల మరియు సిరిపుర ఉన్నత పాఠశాలలను మేడ్వాన్ డైరెక్టర్ హెచ్ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆన్ ఫైట్ టెక్నాలజీ కంపెనీ ప్రతినిధి శ్రీమతి మాధవి ఓ షార్ట్ ప్రతినిధి శ్రీ నరసింహారావు పాఠశాలలను సందర్శించి పాఠశాలలకు అవసరమైన మౌలిక వస్తువులను సమకూర్చడానికి ప్రతిపాదనలను పంపించడానికి ఈ రెండు పాఠశాలలను సందర్శించి పాఠశాలలకు అవసరమైన వసతులను సమకూర్చడానికి పాఠశాలలను సందర్శించడం జరిగింది ఈ కార్యక్రమంలో సిరిపురం ప్రధాన ఉపాధ్యాయురాలు శ్రీమతి మంజుల ముత్తంగి ప్రధాన ఉపాధ్యాయురాలు శ్రీమతి శారద సిరిపురం మాజీ సర్పంచ్ మచ్చ నరేందర్ గ్రామస్తులు తదితరులు పాల్గొనడం జరిగింది

# కెసిఆర్ జన్మదిన సందర్భంగా కేక్ కటింగ్.

**అపర భగీరథుడు కేసీఆర్**

**- పదేళ్ల పాలనలో సంక్షేమం రాష్ట్ర నాయకుడు వెంకటేష్ గౌడ్**

విజన్ ఆంధ్ర జిన్నారం ప్రతినిధి : (ఫిబ్రవరి 17) తెలంగాణ తొలి ముఖ్యమంత్రి అపర భగీరథుడిగా నిలిచారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వెంకటేశం గౌడ్ తెలిపారు. పదేళ్ల పాలనలో సాగునీటి రంగానికి ప్రాధాన్యత ఇచ్చి రైతులకు స్థిరత్వం కల్పించారని, అనేక సంక్షేమ పథకాలతో ప్రతి వర్గానికీ అండగా నిలిచారని వెల్లడించారు. తెలంగాణకు సాగునీటి సౌభాగ్యాన్ని తీసుకువచ్చి రైతుల జీవితాల్లో వెలుగులు నింపిన మహానేతగా కేసీఆర్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు. జిన్నారం, గడ్డపోతారం మున్సిపాలిటీలో కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశం గౌడ్,మున్సిపల్ చైర్మన్ యాట జనార్ధన్ మండల పార్టీ అధ్యక్షుడు రాజేష్ నాయకులు, కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కేసీఆర్ దీర్ఘాయుష్షుతో ఆరోగ్యంగా ఉండి రాష్ట్ర ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# హోతి(కే) కేజీబీవీలో ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం



జహీరాబాద్ ఫిబ్రవరి 17 (విజన్ ఆంధ్ర): కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ హోతి(కే), మొగుడంపల్లి మండలంలో ఖాళీగా ఉన్న పలు పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రత్యేక అధికారి (ఎస్ఓ) లక్ష్మి తెలిపారు. ఈ నియామకాల్లో డే వాచ్మెన్, నైట్ వాచ్మెన్, ఇద్దరు అసిస్టెంట్ కుక్ పోస్టులు ఉన్నాయి. ఈ పోస్టులకు మహిళా అభ్యర్థులు మాత్రమే అర్హులని పేర్కొన్నారు. అభ్యర్థులు కనీసం పదో తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలి. అదేవిధంగా సంబంధిత మండలానికి చెందిన స్థానిక నివాసి కావాలి. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 20వ తేదీలోపు పాఠశాలలో నేరుగా దరఖాస్తులు సమర్పించాలని ఎస్ఓ సూచించారు. మరిన్ని వివరాల కోసం పాఠశాల కార్యాలయాన్ని సంప్రదించాలని తెలిపారు.

# కోదాడ చరిత్ర లోనే ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సహసోపేత కృషి

**- కోదాడ మునిసిపల్ చైర్ పర్సన్ గా ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు.**

**- అమ్మ ఆశీసుల తోనే చైర్మన్ పదవి అందుకున్న కుసుమ వెంకటరత్నం బాబు.**

**- మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి కృషి తోనే చైర్పర్సన్ పదవికి ఎంపిక.**

**- కోదాడ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ కౌన్సిలర్ లకు ధన్యవాదాలు.**

**- కోదాడ పట్టణ అభివృద్ధికి కట్టుబడి పని చేస్తా... కుసుమ వెంకటరత్నం బాబు.**




కోదాడ, ఫిబ్రవరి 17 (విజన్ ఆంధ్ర): కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ ఎంపిక పీట ముడి ఎట్టకేలకు అధిష్టానం విప్పింది. కోదాడ పీఠంపై మాజీ సర్పంచ్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు కు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి గార్లు అంగీకారం తెలుపుతూ కూర్చోబెట్టారు. గత రెండు రోజులుగా హైదరాబాదులోని క్యాంపులో పోటీలో ఉన్న అభ్యర్థులందనీ సమన్వయం చేసి ఎమ్మెల్యే పద్మావతి గారు ఈ నిర్ణయం తీసుకున్నారు.ఎమ్మెల్యే పద్మావతి గారు కోదాడ మున్సిపాల్టీ చేజార కుండా ఉండేందుకు సాహసోపేత మైన కృషి చేశారు.ఎర్నేని వెంకటరత్నం బాబు అపార రాజకీయ అనుభవం , కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి చేస్తున్న కృషిని మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి గారు లు గుర్తించారు. ఇదే క్రమంలో బాబు సహితం అగ్ర నాయకుల అందర్నీ సమన్వయం చేసుకొని పదవిని దక్కించుకున్నారు. ఎర్నేని బాబు మాజీ సర్పంచ్ గా, మార్కెట్ కమిటీ చైర్మన్ గా పదవులు నిర్వహించడంతోపాటు పార్టీ పరంగా అనేక పదవులు చేపట్టారు. మున్సిపల్ ఎన్నికల ముందు నుండే ఆయన ఈ పదవిని ఆశిస్తూ అదే ప్రయత్నంలో ఉన్నారు. రిజర్వేషన్ జనరల్ మహిళా కావడంతో తన శ్రీమతి కుసుమ ను కౌన్సిలర్ గా పోటీ చేయించి ఏకగ్రీవంగా విజయం సాధించారు. ఎమ్మెల్యే పద్మావతి గారి మంత్రి ఉత్తమ్ గారులు లు సహితం బాబు కు ప్రాధాన్యత ఇవ్వాలనే మాట కు అనుకూలంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. అంతే కాక క్యాంపు నుండి ఎమ్మెల్యే పద్మావతి గారు బస్సు లో కౌన్సిలర్ తో కలిసి కోదాడ మున్సిపాలిటీ కి వచ్చి ప్రమాణ స్వీకారం ముగిసే వరకు ఉన్నారు. కోదాడ చరిత్ర లోనే ఎమ్మెల్యే గారి కృషి చిరస్మరణీయంగా నిలిచి పోతుందని పలువురు ఎమ్మెల్యే పద్మావతి గారిని నీ అభినందించారు.కాగా ఎర్నేని వెంకట్ రత్నం బాబు తమ కు అవకాశం ఇచ్చిన మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి గారితో పాటు,స్థానిక నాయకులకు, కౌన్సిలర్ లకు ధన్యవాదాలు తెలిపారు. పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ప్రమాణ స్వీకారం.....లాంఛనా ప్రాయంగా జరిగిన ఎన్నికలో కౌన్సిల్ సభ్యులు చైర్ పర్సన్ గా కుసుమ వెంకట్ రత్నం బాబు ను, వైస్ చైర్మన్ దేవర పల్లి మహేశ్వరి ని ఎన్నుకున్నారు. అనంతరం ఆర్డీఓ సూర్య నారాయణ ప్రమాణ స్వీకారం చేయించారు. కాగా కుసుమ బాబు గారు ప్రమాణ స్వీకారం కు నాయకులు కార్యకర్తలు భారీగా తరలి వచ్చారు. పూల మాలలు, శాలు వాలతో బొకే లతో నూతన చైర్మన్ ను ఘనంగా సన్మానించారు.

# ముగిసిన ఏఐఎస్ఎఫ్ జిల్లా మహాసభలు...ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ సమక్షంలో నూతన కమిటీ ఎన్నిక

నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రతినిధి,ఫిబ్రవరి17(విజన్ ఆంధ్ర): రెండు రోజులపాటు హాలియా పట్టణంలో నిర్వహించిన ఏఐఎస్ఎఫ్ నల్లగొండ జిల్లా 24వ మహాసభలు ముగిశాయి.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం జిల్లాలో బలమైన ఉద్యమాలు నిర్వహించాలని,సంఘాన్ని మరింత పటిష్టం చేయాలని ఆయన అన్నారు.ఈనెల 18,19,20 తేదీలలో నిజామాబాద్ పట్టణ కేంద్రంలో నిర్వహించే రాష్ట్ర నాలుగవ మహాసభలు జయప్రదం చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.ఏఐఎస్ఎఫ్ నల్గొండ జిల్లా నూతన ఆఫీస్ బేరర్స్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు గా వలమల్ల ఆంజనేయులు, ముదిగొండ మురళీకృష్ణ,ఉపాధ్యక్షులు గా వట్టేపు శివకుమార్,గాదెపాక సూర్య తేజ,జిల్లా యశ్వంత్,సహాయ కార్యదర్శులు గా రమావత్ శోభన్ బాబు,బాసవాడ శైలజ,కోశాధికారి గా గోపగాని ఉదయ్ 25 మందితో జిల్లా సమితిని ఎన్నుకోన్నారు. తీర్మానాలు.... మహాత్మా గాంధీ యూనివర్సిటీ అభివృద్ధి కోసం వెయ్యి కోట్ల నిధులు కేటాయించాలి.యూనివర్సిటీలో అన్ని రకాల కోర్సులు ప్రవేశపెట్టాలి.ప్రభుత్వ పాఠశాలలకు నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలి.ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఖాళీగా ఉన్న టీచింగ్,నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలి.ప్రభుత్వ ఎస్సీ,బీసీ,ఎస్టీ హాస్టల్స్ కి సొంత భవనాలు నిర్మించి, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలి.ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలి.కార్పొరేట్ విద్యాసంస్థలను నియంత్రించాలి.డ్రగ్స్, మద్యపానం ని అరికట్టాలి.నల్లగొండ, నాగార్జునసాగర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఖాళీగా ఉన్న టీచింగ్,నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేసి,అన్ని కోర్సుల ల్యాబ్ లను ఏర్పాటు చేయాలి.పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్ షిప్ లు మరియు ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి.కళాశాలలో ర్యాగింగ్,ఈవ్ టీజింగ్ అరికట్టాలి.అనుమతులు లేని ప్రైవేటు పాఠశాలలను రద్దు చేయాలని అన్నారు.

# జిన్నారం మున్సిపాలిటీలో కోతుల బీభత్సం

**- భయాందోళనలో ప్రజలు - సమస్య పరిష్కరించాలని కోరుతున్న ప్రజలు**

విజన్ ఆంధ్ర జిన్నారం ( ఫిబ్రవరి 17 : జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని పెద్దమ్మగూడెం, నరిగూడెం గ్రామాలలో కోతుల బెడద రోజురోజుకూ పెరుగుతోంది. పెద్ద సంఖ్యలో గ్రామాల్లోకి చొరబడుతున్న కోతులు ఇళ్లలో కి దూరి ఆహార పదార్థాలను దోచుకోవడంతో పాటు, చిన్నపిల్లలు, వృద్ధులపై దాడులకు దిగుతున్నాయి. దీంతో గ్రామస్తులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. గ్రామస్తుల వివరాల ప్రకారం, ఉదయం నుంచి సాయంత్రం వరకు గుంపులుగా తిరిగే కోతులు ఇళ్ల పైకప్పులు, విద్యుత్ తీగలు, చెట్లు, పంట పొలాల్లో సంచరిస్తూ నష్టం కలిగిస్తున్నాయి. ఇళ్లలో ఆరబెట్టిన బట్టలు, కూరగాయలు, పండ్లు లాక్కెళ్లడం సాధారణమైందని మహిళలు చెబుతున్నారు. కొన్ని సందర్భాల్లో ఇళ్లలోకి చొరబడి పాత్రలు, వస్తువులను పగలగొడుతున్నాయని వాపోతున్నారు. పాఠశాలకు వెళ్లే చిన్నారులు కోతుల భయంతో ఒంటరిగా బయటకు రావడానికి కూడా సంకోచిస్తున్నారు. వృద్ధులు, మహిళలు ఇంటి బయట పనులు చేయడానికే భయపడుతున్న పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికే పలువురు గాయపడినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ సమస్యపై పలుమార్లు మున్సిపల్ అధికారులు, అటవీ శాఖకు ఫిర్యాదు చేసినప్పటికీ, ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం కనిపించలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోతులను పట్టుకుని అడవుల్లో వదిలే చర్యలు చేపట్టాలని, గ్రామాల్లో భద్రత కల్పించాలని కోరుతున్నారు.గ్రామాల్లో పెరుగుతున్న కోతుల బెడదను దృష్టిలో ఉంచుకుని అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. సమస్యను నిర్లక్ష్యం చేస్తే మరింత ప్రమాదకర పరిస్థితులు తలెత్తే అవకాశం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

# న్యాయవాది ప్రైవేట్ కంప్లైంట్ - విచారణ రేపటికి వాయిదా..



గోదావరిఖని ఫిబ్రవరి-17(విజన్ ఆంధ్ర): గోదావరిఖనిలో న్యాయవాదిపై దాడి ఘటనకు సంబంధించి బాధిత న్యాయవాది మార్కాపూరి తిలక్ ఖని రెండవ అదనపు మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టులో సెక్షన్ 175(4) బిఎన్ఎస్ఎస్ కింద ప్రైవేట్ కంప్లైంట్ దాఖలు చేశారు. వన్ టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి, సీఐ గన్ మెన్ ప్రవీణ్‌ను బాధ్యులుగా పేర్కొంటూ చర్యలు తీసుకోవాలని కోర్టును కోరారు. ఈ నెల 10న ఎల్బీనగర్‌లో కోర్టు నుంచి ఇంటికి వెళుతుండగా పోలీసులు తనను అడ్డగించి కేసుకు సంబంధించిన రూ.47,500 నగదు, మొబైల్ ఫోన్, ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకుని దౌర్జన్యానికి పాల్పడ్డారని ఆయన వాంగ్మూలం ఇచ్చారు. అనంతరం న్యాయవాద సంఘ సభ్యులకు సమాచారం అందించగా, సీఐ మరోసారి దురుసుగా ప్రవర్తించి దుర్భాషలాడినట్లు తెలిపారు. వాదనలు విన్న న్యాయమూర్తి సిఎఫ్ నెం.93/2026 కింద కేసు నమోదు చేసి విచారణను బుధవారానికి వాయిదా వేశారు. కాగా ఈ ఘటనపై న్యాయవాదుల నిరసనలు నాల్గవ రోజుకు చేరుకోవడంతో గోదావరిఖనిలోని మూడు మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టులు, సీనియర్ సివిల్ జడ్జి మరియు అదనపు జిల్లా న్యాయస్థానాల్లో విధులు స్తంభించాయి.

# లక్కారం వద్ద నేషనల్ హైవే పనులను అడ్డుకున్న రైతులు



**- భూముల,బావుల పరిహారం పూర్తిగా చెల్లించే వరకు పనులు నిలిపివేత**

ముత్తారం,ఫిబ్రవరి 19(విజన్ ఆంధ్ర): ముత్తారం మండలంలోని లక్కారం గ్రామ పరిధిలో జరుగుతున్న నేషనల్ హైవే రోడ్డు పనులను గ్రామ రైతులు సోమవారం అడ్డుకున్నారు.తమ భూములు,వ్యవసాయ బావులు రహదారి విస్తరణలోకి వెళ్లినప్పటికీ పూర్తి పరిహారం అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు.భూముల విలువతో పాటు బావుల పరిహారం కూడా పూర్తిగా చెల్లించేంత వరకు రోడ్డు పనులు జరగనివ్వమని రైతులు స్పష్టం చేశారు.ఈ మేరకు పనులు జరుగుతున్న ప్రదేశం వద్దే టెంట్ వేసుకొని నిరసన చేపట్టారు.రెవెన్యూ అధికారులు సమస్యను పరిష్కరించకపోతే నిరసన కొనసాగిస్తామని రైతులు హెచ్చరించారు.ఆర్డీఓ,జిల్లా కలెక్టర్ స్వయంగా సంఘటన స్థలానికి వచ్చి తమ సమస్యలను పరిష్కరించే వరకు ఇక్కడి నుంచి వెళ్లమని తేల్చి చెప్పారు.పరిహారం విషయంలో ఆలస్యం జరుగుతోందని,అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని రైతులు ఆరోపించారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతుల సమస్యలను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.ఈ కార్యక్రమం లో తాళ్లపల్లి విష్ణువర్ధన్, మదాసి శ్రీకాంత్,బర్ల లింగయ్య,తాళ్లపల్లి చంద్రమొగిలి,గంప మోహన్,కిలిచేట్టి సాధనధం,గుడిమల్ల కుమార్ పలువురు పాల్గొన్నారు.

# జహీరాబాద్‌లో కాంగ్రెస్ విజయం

**- చైర్మన్ మహ్మద్ యూనూస్, వైస్ చైర్మన్‌గా కొత్తకాపు శిరీషారెడ్డి ఎన్నిక**

జహీరాబాద్ ఫిబ్రవరి 17 (విజనఆంధ్ర): జహీరాబాద్ మున్సిపాలిటీలో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు మంగళవారం ఉత్కంఠభరితంగా జరిగాయి. చైర్మన్‌గా మహ్మద్ యూనూస్, వైస్ చైర్మన్‌గా కొత్తకాపు శిరీషారెడ్డి ఎన్నికయ్యారు. ఎన్నికల సందర్భంగా నిర్ణీత సమయానికి ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్‌తో పాటు 20 మంది కాంగ్రెస్ సభ్యులు మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావుతో కలిసి 19 మంది బీఆర్ఎస్, బీజేపీ సభ్యులు హాజరయ్యారు. కోరం సభ్యులందరూ హాజరైన తరువాత ప్రత్యేకాధికారి ఎన్నికల ప్రక్రియను ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన ఎన్నికల ప్రక్రియలో మహ్మద్ యూనూస్ చైర్మన్‌గా, కొత్తకాపు శిరీషారెడ్డి వైస్ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వారు పట్టణ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్లకు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు.

# మెప్మా సిబ్బంది ఘన సన్మానం.



**- నూతన మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ బాబులకు అభినందనల వెల్లువ.**

కోదాడ, ఫిబ్రవరి 17 (విజన్ ఆంధ్ర): మున్సిపాలిటీ నూతన చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎర్నేని కుసుమ బాబు, వైస్ చైర్ పర్సన్ దేవరపల్లి మల్లేశ్వరి కి మెప్మా (MEPMA) సిబ్బంది ఘన సన్మానం నిర్వహించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో, అభినందనల నడుమ జరిగింది.మెప్మా సి.ఓ. వెంకన్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సన్మాన కార్యక్రమంలో సిబ్బంది శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి చైర్‌పర్సన్‌ను అభినందించారు.పట్టణ అభివృద్ధి, పేదల సంక్షేమం, మహిళా సాధికారత వంటి అంశాల్లో ముందుండి సేవలందించాలని ఆకాంక్షిస్తూ తమ సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా మాట్లాడిన ఎర్నేని కుసుమ బాబు, వైస్ చైర్పర్సన్ దేవరపల్లి మల్లేశ్వరి లు ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునే విధంగా పారదర్శకంగా, ప్రజాహిత పాలన అందిస్తామని తెలిపారు. పట్టణ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తామని స్పష్టం చేశారు. మెప్మా ద్వారా అమలవుతున్న పథకాలు పేదలకు మరింత సమర్థవంతంగా చేరేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.సి.ఓ. వెంకన్న మాట్లాడుతూ, కొత్త చైర్‌పర్సన్ నాయకత్వంలో మున్సిపాలిటీ మరింత అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సిబ్బంది అందరూ సమన్వయంతో పని చేసి ప్రభుత్వ లక్ష్యాలను సాధిస్తామని తెలిపారు.కార్యక్రమంలో మెప్మా కోదాడ పట్టణ మహిళా స్థాయి అధ్యక్షురాలు మాశెట్టి ధనమ్మ , సి ఎల్ ఆర్ పి రాణి, డీఈవో జ్యోతి, టిఎల్ఎఫ్ ఆర్ పి అర్చన, ఆర్పీలు అజ్మీరా దుర్గ, ధనలక్ష్మి, షేక్ పర్వీన్, రాణి , అఖిల, సాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తకడ దేవాలయంలో చండీ హోమం



భీమదేవరపల్లి ఫిబ్రవరి 17 (విజన్ ఆంధ్ర) శ్రీ కొత్తకొండ వీరభద్ర స్వామి దేవాలయంలో ప్రతి నెల అమావాస్య రోజున శ్రీ వీరభద్ర స్వామి భస్మాభిషేకము, అమ్మవారికి నిత్యాహ్నికం నిర్వహించి విశేషంగా రుద్ర సహిత చండీహోమాన్ని నిర్వహించడం జరిగింది. ఈనెల మంగళవారం రావడం వల్ల మంగళ చండికగా కొలవడం జరిగింది ఎవరైతే భక్తులు హోమంలో పాల్గొంటారో ముఖ్యంగా శత్రు, రోగ, రుణాల నుండి విముక్తులు అవుతారని మార్కండేయ పురాణంలో చెప్పిన విధంగా సప్తశతి హవనాన్ని నిర్వహించడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో దేవాలయం కార్యనిర్వహణాధికారి శ్రీ పి కిషన్ రావు గారు అర్చకులు మరియు సిబ్బంది భక్తులు పాల్గొన్నారు తదనంతరం అన్నదానం నిర్వహించడం జరిగింది

# పెద్దపల్లిలో జిల్లా ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ

**- అత్యాధునిక ఫాకో యంత్రంతో కంటి శస్త్రచికిత్సలు**

**- కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

ఎద్దపల్లి ఫిబ్రవరి-17(విజన్ ఆంధ్ర): పెద్దపల్లి పట్టణంలోని జిల్లా ఆసుపత్రి మరియు మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.కంటి శస్త్రచికిత్స విభాగంలో రూ.24 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన ఫాకో యంత్రం పనితీరును కలెక్టర్ స్వయంగా పరిశీలించి, వైద్యాధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆధునిక సాంకేతికతతో కంటి ముత్యబిందు శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించేందుకు ఈ ఫాకో యంత్రం ఉపయోగపడుతుందని తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రిలో తొలిసారిగా ఈ యంత్రాన్ని ఏర్పాటు చేయడం విశేషమన్నారు.ఈ సందర్భంగా హాస్పిటల్ లో లభించుచున్నయూరాలజీ సేవలు, లాప్రోస్కోపిక్ సర్జరీ సేవలు , హిస్టెరెక్టమీ, డెలివరీలు, స్కానింగ్ మరియు టిఫా స్కానింగ్ , రూట్ కెనాల్ చికిత్స సేవలు, నవ జాతి శిశు కేంద్రం సేవలు, ఆర్థో సర్జరీ సేవలు , ఆర్థ్రోస్కోపిక్ సర్జరీ సేవలు, 2డి ఎకో సేవలు, డయాలసిస్ సేవలు, కంటి సంబంధిత ఫాకో సర్జరీ సేవలు, టి హబ్ సేవలు పూర్తి స్థాయిలో ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వివిధ వైద్య చికిత్సలను ప్రజలు పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే నాణ్యమైన వైద్యసేవలు అందుబాటులో ఉన్నాయని, అవసరమైన వారు ఈ సదుపాయాలను ఉపయోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. వైద్యసిబ్బంది ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కట్టుబడి పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట అదనపు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, కంటి శస్త్ర చికిత్స నిపుణులు డా సబిహా సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

వెంకటాపురం (నూగూరు) ఫిబ్రవరి 17 (విజన్ ఆంధ్ర): తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినోత్సవం పురస్కరించుకొని మంగళవారం ములుగు జిల్లా,వెంకటాపురం మండల కేంద్రంలోని స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు అభిమానుల కోలాహలం మధ్య మండల అధ్యక్షుడు గంప రాంబాబు, సీనియర్ నాయకులు గొడవర్తి నరసింహ మూర్తి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ చేసిన కృషి మరువలేనిదన్నారు.భవిష్యత్ తరాలకు మార్గదర్శకుడిగా ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించాడని కొనియాడారు. బిఆర్ఎస్ పాలనలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. ప్రజల హృదయాల్లో బిఆర్ఎస్ పార్టీ స్థిరస్థాయిగా నిలిచిపోయిందని కొనియాడారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వేల్పూరి లక్ష్మి నారాయణ,అధికార ప్రతినిధి దర్ర దామోదర్, ఉద్యమ నాయకులు చిడెంరవి, సర్పంచ్లు రమ్య , ఆదిలక్ష్మి, జాగర శాంత మూర్తి నాగేశ్వరరావు, నాగేంద్ర, నాని,జానకమ్మ, మాధురి, ఉదయ్ కిరణ్, కార్యకర్తలు అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# ఎంపీ నిధులతో కుప్పానగర్‌లో బోరు బావి తవ్వకం

జహీరాబాద్ ఫిబ్రవరి 17 (విజన్ ఆంధ్ర): ఝరాసంగం మండలంలోని కుప్పానగర్ గ్రామంలో ఎంపీ నిధులతో బోరు బావి తవ్వకం కార్యక్రమాన్ని గ్రామ ఉప సర్పంచ్ వహాబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామ ప్రజలకు తాగునీటి సౌకర్యం మెరుగుపడేలా ఈ బోరు బావిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామాభివృద్ధికి అవసరమైన పనులను దశలవారీగా చేపడతామని గ్రామ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ పార్టీ మండల్ అధ్యక్షుడు రఘువేంద్ర, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు ప్రకాశ్, తమ్మలి రాజు, కృష్ణ, నిజాం, యాదగిరి, సంగమేష్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# యాప్ బుకింగ్‌తో తొలిగిన ఇబ్బందులు.

**-డివిజన్ కు 13.74 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ**

**-కూసుమంచి సహాయ సంచాలకులు యం. సతీష్.**

నేలకొండపల్లి, ఫిబ్రవరి 02 (విజన్ ఆంధ్ర): యూరియా పంపిణీలో ప్రభుత్వం చేపట్టిన యాప్ బుకింగ్ తో రైతులకు ఇబ్బందులు తొలిగాయని కూసుమంచి వ్యవసాయ సహాయ సంచాలకులు యం.సతీష్ పేర్కొన్నారు. మంగళవారం మండలం లోని నాచేపల్లి, బోదులబండ, రాజేశ్వరపురం, మోటాపురం గ్రామాలలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు, పెర్టిలైజర్స్ దుకాణాలకు ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. యూరియా స్టాక్ ను తనిఖీ చేశారు. స్థానికంగా ఉన్న రైతులతో మాట్లాడారు...యాప్ బుకింగ్ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు...పాలేరు డివిజన్ లో 68 వేల ఎకరాల వరి. 18 వేల ఎకరాలు మొక్కజొన్న సాగులో ఉన్నట్లు తెలిపారు. ఈ రైతాంగం కు రబీ సీజన్ లో 14,685 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా...ఇప్పటి వరకు 13.74 వేల మెట్రిక్ టన్నుల యూరియా ను రైతులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. యూరియా పంపిణీ నిరంతరం ప్రక్రియ అన్నారు. రైతులు ఆందోళన చెందనవసరం లేదన్నారు. మరో 1600 మెట్రిక్ టన్నుల యూరియా డివిజన్ వస్తే ఈ సీజన్ కు సరిపోతుందని అన్నారు. ప్రతీ సోసైటీ కి 440 బ్యాగులు అందిస్తున్నట్లు తెలిపారు. యాప్ బుకింగ్ లో ఇబ్బందులు లేకుండా ఏఈవో లు క్లస్టర్ వద్ద సిద్ధంగా ఉంటారని తెలిపారు. అదే విధంగా దుకాణాల వద్ద వాలంటీర్ల ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. యూరియా కోసం దుకాణాల వద్ద క్యూలో నిలబడకుండా...ఇంటి వద్దనే ఉండి ఫోన్లో బుక్ చేసుకోవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల వ్యవసాయాధికారి యం.రాధ, ఏఈవోలు, సొసైటీ సీఈవోలు, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# టీబీజీకేఎస్ యూనియన్ లో చేరిక

నస్పూర్, ఫిబ్రవరి 17 (విజన్ ఆంధ్ర) : నస్పూర్ లోని శ్రీరాంపూర్ ఏరియా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్యాలయం లో మంగళవారం తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ జన్మదిన పురస్కరించుకొని ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్కే- 7 గని యువ నాయకులు దార వంశీకృష్ణ టీబీజీకేఎస్ యూనియన్ లోకి స్వాగతం పలుకుతూ... బీఆర్ఎస్ నాయకులు నడిపెల్లి విజిత్ రావు కండువా కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఏరియా ఉపాధ్యక్షులు బండి రమేష్, పట్టణ అధ్యక్షులు అక్కురి సుబ్బన్న, వంగ తిరుపతి, పెట్టం లక్ష్మణ్, ఆర్కే-7 ఫిట్ సెక్రటరీ రాజు నాయక్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ పాదం శ్రీనివాస్, ఆర్కె-7 బి రిలే షిఫ్ట్ ఇంచార్జ్ గురుమూర్తి, రాగిడి రత్నాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలి.

**- స్టేట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాజశేఖర్.**

నేలకొండపల్లి ఫిబ్రవరి 17 (విజన్ ఆంధ్ర): ప్లాస్టిక్ రహిత గ్రామాలు గా తీర్చిదిద్దాలని స్టేట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాజశే ఖర్ సూచించారు. మండలం లోని ఆరెగూడెం ఉన్నత పాఠశాల లో మంగళవారం వేస్ట్ టూ హెల్త్ ఎగ్జిబిషన్ కార్యక్రమం ను నిర్వహించారు. పలు పాఠశాలకు చెందిన విద్యార్థులు వ్యర్థాలతో తయారు చేసిన వస్తువులను ప్రదర్శించారు. ప్లాస్టిక్ డబ్బాలను అనేక డేకరేట్ వస్తువులు గాను అలంకరణ వస్తువులుగా డస్బిన్లు గా. పెన్స్టాండ్ లుగా తయారు చేసి ప్రదర్శించారు. గాజు సీసాలను తిరిగి అలంకరణ వస్తువులుగా ప్రదర్శించారు. ఎలక్ట్రానిక్ వస్తువులు ఉపయోగించి ఉపయోగపడే విధంగా పరికరాలు గా తయారు చేసి అబ్బురపరిచారు. ఈ సందర్భంగా -ఆయన మాట్లాడారు.. ప్లాస్టిక్ వస్తువులను ఎలా తిరిగి ఉపయోగించవచ్చునో విద్యార్థులు చేసి చూపించారని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వినియోగం వలన కలిగే నష్టాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తయారు చేయటంతో మీ వంతు పాత్ర ను "పోషించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి బి.చలపతిరావు, ఎన్జీసీ జిల్లా కో-ఆర్డినేటర్ వెంకటేశ్వర్లు, ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బసవేశ్వరావు, వెంకన్న, నాగుల్మీరా, తారా బేగం అన్నమ్మ, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# మేయర్ ను సన్మానించిన బిజెపి నాయకులు..



విజన్ ఆంధ్ర: శంకరపట్నం: కరీంనగర్ మేయర్ కోలగాని శ్రీనివాస్ ను మంగళవారం శంకరపట్నం మండలం బిజెపి పార్టీ అధ్యక్షుడు ఏనుగుల అనిల్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వ కలిసి శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. అధ్యక్షుడు అనిల్ మాట్లాడారు. కరీంనగర్ నగరపాలక సంస్థ కార్పొరేషన్ మేయర్ గా నియామకమైన శ్రీనివాస్ ను శంకరపట్నం మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మర్యాదపూరం కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమిరెడ్డి, నాయకులు కొయ్యడ అశోక్, రాసమల్ల శ్రీనివాస్, బిజిలి సారయ్య, పోతునూరి రాజు, అరవింద్ తదితరులు ఉన్నారు.

# నూతన మేయర్‌కు శుభాకాంక్షలు తెలిపిన బీసీ సెల్ నాయకుడు.

గోదావరిఖని ఫిబ్రవరి-17(విజన్ ఆంధ్ర): రామగుండం నగరానికి నూతనంగా ఎన్నికై బాధ్యతలు స్వీకరించిన మేయర్ మహంకాళి స్వామిని మంగళవారం మంథనికి చెందిన బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గోటికార్ కిషన్ జి మర్యాదపూర్వకంగా కార్పొరేషన్ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా మేయర్‌ను శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. నగర అభివృద్ధి, పేదల సంక్షేమం, మౌలిక వసతుల మెరుగుదల వంటి అంశాల్లో సమర్థవంతమైన నాయకత్వం వహించాలని ఆకాంక్షించారు. మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ నగర ప్రజల ఆశయాలను నెరవేర్చే దిశగా పారదర్శకంగా, నిబద్ధతతో పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి జమీల్, బీసీ నాయకులు బజారు మల్లేష్,పలువురు నాయకులు పాల్గొన్నారు.

# పార్టీ నేతల సమక్షంలో తాళ్ల సందీప్ గౌడ్ జన్మదిన వేడుకలు

చేవెళ్ల,ఫిబ్రవరి 17 (విజన్ ఆంధ్ర): చేవెళ్ల మండల బీజేవైఎం నాయకులు తాళ్ల సందీప్ గౌడ్ జన్మదిన వేడుకలు మంగళవారం స్థానిక స్థానిక నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు గుండన్నగారి వెంకట్ రెడ్డి, కేశపల్లి వెంకట్ రాంరెడ్డి హాజరై కేక్ కట్ చేయించి పూలగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... యువత సేవాభావంతో ప్రజల మధ్య పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న సందీప్ గౌడ్ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. సమాజ సేవలో యువ నాయకులు ముందుండాలని వారు సూచించారు. అనంతరం సందీప్ గౌడ్ మాట్లాడుతూ... తన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు మున్నూరు శ్రీకాంత్, నాయకులు బర్ల కృష్ణ యాదవ్, గోటూరి జయశంకర్ గౌడ్, ఉమాశంకర్ రెడ్డి, రిషికేష్, భీమ్ రెడ్డి, తిరుపతిరెడ్డి, కాసుల నాగరాజు గౌడ్, కుమ్మరి కృష్ణ, బల్ రెడ్డి, ధనుష్ రెడ్డి, శ్రీకాంత్, అమరేందర్ రెడ్డి, అఖిలేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుక

తెలకపల్లి, ఫిబ్రవరి 17 (విజన్ ఆంధ్ర)మండల కేంద్రం నెహ్రూ చౌరస్తాలో మంగళవారం బీ ఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు, మాజీ సర్పంచి విష్ణు, మాజీ ఎంపిటిసి రమేష్ ,జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ హనుమంత్ రావు కేకును కట్ చేశారు అనంతరం స్థానిక పీహెచ్సీ లో రోగులకు పండ్లను పంపిణీ చేశారు, కెసిఆర్ పోరాటంతోనే తెలంగాణ సిద్ధించిందని చెప్పారు, కెసిఆర్, మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలు చేశారు కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ సత్యం, నాయకులు పర్వతాలు,చెన్ననరసింహ,వార్డు మెంబర్లు, రాకేష్, శ్రీను, బి రాములు, జంగం తిరుపతయ్య,పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## పుస్తక ప్రియుల పాదయాత్రను విజయవంతం



టేకులపల్లి విజన్ ఆంధ్ర ఫిబ్రవరి 17: శాఖా గ్రంధాలయం టేకులపల్లి నందు పుస్తక పఠనం పై ఆసక్తి పెంపొందించుటకై పుస్తక ప్రియుల పాదయాత్ర నిర్వహించడం జరిగింది.ముఖ్య అతిథులుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ పసుపులేటి వీరబాబు జెండా ఊపి ర్యాలీ నిర్వహించడం జరిగింది..చైర్మన్ మాట్లాడుతూ మండలంలోని ఉన్న విద్యార్థులు గ్రంథాలయాన్ని ఉపయోగించుకోవాలని మండలం అధికారులు మేధావులు పాత్రికేయులు ప్రతి ఒక్కరు గ్రంధాలయానికి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పుస్తక ప్రియులు చాగంటి కృష్ణమూర్తి మాట్లాడుతూ నాకు గ్రంథాలయమునకు 50 సంవత్సరాలు అనుబంధం ఉంది.. మండలంలోని ఉన్న ప్రజలు విద్యార్థులు ప్రతి ఒక్కరూ గ్రంథాలయాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంధా పాలకుడు ఆర్ నాగన్న గ్రాడ్యుయేట్ స్కూల్ బ్రహ్మచారి మెయిన్ రోడ్ హై స్కూల్ మోహన్ ప్రభుత్వ జూనియర్ కాలేజీ బసవమ్మ గ్రంథ పాలకుడు బాబురావు లెక్చరర్ శంకర్ సార్ మాంటిసోరి యజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు



చిగురుమామిడి,ఫిబ్రవరి 17(విజన్ ఆంధ్ర):భారత రాష్ట్ర సమితి మండల పార్టీ అధ్యక్షుడు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో చిగురుమామిడి మండల కేంద్రంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి శ్రీ.కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి,మండల పార్టీ ఉపాధ్యక్షులు సన్నీల్ల వెంకటేశం,మండల ప్రచార కార్యదర్శి బెజ్జంకి రాంబాబు మండల రైతు సమన్వయ మాజీ అధ్యక్షులు పెనుకుల తిరుపతి జిల్లా మాజీ రైతు బంధు సభ్యుడు సాంబారి కొమురయ్య మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ కర్వేద మహేందర్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు ఆకవరం శివప్రసాద్ కత్తుల రమేష్ యాల జనార్దన్ రెడ్డి శ్యామకూర సంపత్ రెడ్డి కాలువల సంపత్ రెడ్డి సన్నిల్ల మల్లేశం ఎస్ కే సిరాజ్ ,ఉప సర్పంచ్ గీట్ల తిరుపతిరెడ్డి మాజీ సర్పంచ్ బెజ్జంకి లక్ష్మణ్ మాజీ సర్పంచ్ బోయిని శ్రీనివాస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు సర్వర్ పాషా బీసీ సెల్ అధ్యక్షులు అనుమాండ్ల సత్యనారాయణ మాజీ ఉపసర్పంచ్ అన్నాడి మల్లికార్జునరెడ్డి మాజీ మండల అధ్యక్షుడు రామోజీ కృష్ణమాచారి డిఆర్ఎస్ నాయకులు కాశ వేణి రాజు పెనుకుల సురేష్ చెరుకు సంజీవ్ కత్తుల ప్రశాంత్ నిలిగొండ దశరథం కొమ్మెర మహేందర్ రెడ్డి దోనపాటి కృష్ణారెడ్డి అజిత్ రెడ్డి అమర్ శ్రీనివాస్ బూరుగు అనంత రాములు బాపురెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కెసిఆర్ పుట్టినరోజు వేడుకల

చిట్యాల ఫిబ్రవరి 17(విజన్ ఆంధ్ర): మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు సందర్భంగా చిట్యాల పట్టణంలో కనకదుర్గ ఆలయ సెంటర్లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో నిర్లక్ష్యానికి గురైన తెలంగాణ ప్రాంతాన్ని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంగా ఏర్పాటు చేయాలని సంకల్పంతో ఉద్యమాన్ని చేపట్టారని గుర్తు చేశారు 2014లో అధికారంలోకి వచ్చాక తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లి దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంసీ చైర్మన్ జడల ఆది మల్లయ్య,కౌన్సిలర్ లు నిమ్మనిగోటి శ్రీను,ఎస్ కే షబానా అజీమ్,కల్లూరి మల్లారెడ్డి,కూరెళ్ళ లింగస్వామి,కొలను సతీష్,ఆరూరి శ్రీశైలం,శివ శంకర్ రెడ్డి,మెండే సైదులు, మర్ల రామిరెడ్డి,మారగోని రమేష్,కంభంపాటి నరసింహ,సత్తిరెడ్డి,కందటి రమేష్ రెడ్డి,బోలుగూరి సైదులు పోలపల్లి సత్యనారాయణ,జిట్ట శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో మోడల్ అంగన్వాడి కేంద్రాలు ఏర్పాటు చేయాలి.

**- పోషకాహార లోపం ఉన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.**

**- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్.**

సూర్యాపేట, ఫిబ్రవరి 17 (విజన్ ఆంధ్ర): జిల్లాలో మోడల్ అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు మహిళా, శిశు, దివ్యాంగుల,వయో వృద్దుల శాఖ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మోడల్ అంగన్వాడి కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అంగన్వాడి కేంద్రాలలో పిల్లల ఎత్తు బరువు పరిశీలించి పోషక లోపం ఉన్న పిల్లల పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాలో పిల్లల కి ప్రత్యేక నూతన ప్రి స్కూల్ సిలబస్ ప్రకారం బోధించే విధంగా చర్యలు తీసుకోవాలని, అంగన్వాడీ కేంద్రాలు ఓపెన్ చేసి పోషన్ ట్రాకర్ ద్వారా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. వయో వృద్ధుల మెయింటెనెన్స్ కేసులు, సమస్యలు పరిష్కరించాలనీ మహిళాల పట్ల ఎలాంటి ఆకృత్యాలు జరగకుండా చట్టాల పై అవగాహన కల్పించాలని అయన అన్నారు.ఈ సమీక్ష సమావేశం లో జిల్లా శిశు సంరక్షణ ,ఉమెన్ వెల్ఫేర్, వయో వృద్ధుల గురించి చేయవలసిన వివిధ విషయాల పై సమీక్షించారు. అంగన్వాడి కేంద్రాల లో టాయిలెట్, డ్రింకింగ్ వాటర్ , రిపేర్స్ తొందర గా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి కే.నరసింహరావు , సూపరిండెంట్, జి.హుస్సేన్, డిసిపివో రవి కుమార్, ఏఫ్.ఆర్.వో బి.వినోద్ కుమార్, సంకల్ప జిల్లా కోఆర్డినేటర్ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ పాలకవర్గాన్ని సన్మానించిన అంగన్వాడీ టీచర్స్



చిట్యాల ఫిబ్రవరి 17(విజన్ ఆంధ్ర): చిట్యాల పట్టణంలో నూతనంగా ఎన్నికైనటువంటి చైర్మన్,వైస్ చైర్మన్,కౌన్సిలర్స్ ను చిట్యాల పట్టణ అంగన్వాడీ టీచర్స్ సన్మానించారు పాలక మండలి సభ్యులు చైర్మన్ పందిరి గీత,వైస్ చైర్మన్ గుండెబోయిన శ్రీలక్ష్మి,కౌన్సిలర్లు నాగిళ్ల సుధాకర్( ట్రాంజెండ), షేక్ షబానా అజీమ్,గాలి యాదమ్మ లింగయ్య, కోనేటి ఎల్లయ్య, కుక్కల లత, కుక్కల మోహన్,ఏర్పుల పరమేష్, నిమ్మనగోటి శ్రీను,మునగాల సందీప లను శాలువాలతో సన్మానించిన చిట్యాల పట్టణ అంగన్వాడి టీచర్లు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న అంగన్వాడి టీచర్లు దాడి అరుణ, అపర్ణ,జ్యోతి,శోభారాణి,కృష్ణవేణి, బుజ్జమ్మ,మమత పాల్గొనడం జరిగింది.

## పుర వైస్ చైర్మన్ శ్రీలక్ష్మీ సైదులుని సన్మానించిన కౌన్సిలర్



చిట్యాల ఫిబ్రవరి 17(విజన్ ఆంధ్ర): చిట్యాల మున్సిపాలిటీ లో నూతనంగా ఎన్నికైనటువంటి ఐదవ వార్డు కౌన్సిలర్ వైస్ చైర్మన్ గుండెబోయిన శ్రీ లక్ష్మీ సైదులును తన తోటి విద్యార్థి ఐన ఒకటవ వార్డు కౌన్సిలర్ నాగిళ్ల సుధాకర్ (ట్రాన్స్ జెండర్)ఆమెను కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. మిత్రులు కాసేపు మాట్లాడుకుని అనంతరం మాట్లాడుతూ చదువుకునే రోజుల్లో స్నేహపూర్వకంగా మెలిగే వాళ్ళం అలాగే ఈరోజు స్నేహితురాలు వైస్ చైర్మన్ అయినందుకు మున్సిపాలిటీలో కలిసి పని చేసేందుకు అవకాశం దొరికినందుకు చాలా సంతోషంగా ఉంది. ఇది స్నేహపూర్వక వాతావరణం లో పనిచేస్తామని అన్నారు.అలాగే చైర్మన్,వైస్ చైర్మన్ సహకారంతో వార్డ్ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాగిళ్ళ రాజు,గుండాల నరసింహ,శ్రీయ తదితరులు పాల్గొన్నారు.

## బాల వికాస ఆధ్వర్యంలో వికాస పిల్లల జన్మదిన వేడుకలు

హుస్నాబాద్ విజన్ఫి ఆంధ్ర బ్రవరి 17: సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని స్థానిక వైశ్యభవన్ లో బాలవికాస జానవికాస ఆధ్వర్యంలో మహిళ మహాసభ వికాస పిల్లల జన్మదిన వేడుకల కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళల ఆరోగ్యం గురించి, వారి ఆర్థిక పరిస్థితి గురుంచి వివరించారు. వికాస పిల్లల జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాల వికాస రాష్ట్ర అధ్యక్షులు కేడం లింగమూర్తి, మాట్లాడుతూ బాలవికాస వ్యవస్థాపకులు బాలక్క ఆధ్వర్యంలో ఎన్నో వాటర్ ప్లాట్లు, సేంద్రియ వ్యవసాయం,ఎంతో మంది పిల్లలకు చదువులు చదువు పిస్తునమన్నారు. ఎన్నో స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహిస్తున్నమన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దండి లక్ష్మి,కౌన్సిలర్లు పూదరి వరప్రసాద్, చిన్నవేణి అనూష, సావుల మంజుల మాలపల్లి సర్పంచ్ వెన్న స్వర్ణలత కాంగ్రెస్ నాయకులు



గంపల శ్రీనివాస్, వెన్న రాజు, చిన్నవేణి విద్యాసాగర్ బాలవికాస సంస్థ అభివృద్ధి పథకము ప్రాజెక్టు కో ఆర్డినేటర్ జ్యోతి, ఫీల్డ్ కో ఆర్డినేటర్లు పిల్లి జ్యోతి, అలమల్ల నిర్మల, తలపాక శ్రీమతి పెద్ద ఎత్తున మహిళలు అనాధ పిల్లలు పాల్గొన్నారు.